కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 19, ఫిబ్రవరి 2023 16 పేజీలు


## 50 కోట్లతో రాజన్న ఆలయం అభివృద్ధి



రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి 16లో

## పుణ్య తీర్థం.. భక్త కెరటం



- కనులవిందుగా మహా శివరాత్రి వేడుకలు
- జంగమయ్యకు జన జాతర
- శివ నామస్మరణతో మార్మోగిన రాజన్న ఆలయం
- స్వామివారిని దర్శించుకున్న 3 లక్షల మంది భక్తులు
- రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి...

**వేములవాడ, ప్రభాతవార్త :**
తెలంగాణలోనే అతిపెద్ద శైవక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో మహా శివరాత్రి జాతర వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా జరిగాయి. మహా శివరాత్రి సందర్భంగా ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నాలుగు గంటలకు ఆలయ శుద్ధి మంగళ వాయిద్యాల తర్వాత సుప్రభాత సేవ నిర్వహించారు. ప్రాత:కాల పూజ అనంతరం అనువంశిక అర్చకులకు దర్శనాలకు అనుమతించారు. ఉదయం ఏడు గంటలకు స్వామివారికి తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో దేవస్థానం ఏఈవో, వేద పారాయణ దారులు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు.

## తెలంగాణలో రజాకార్ల పాలనను తరిమికొడతా



- ఊరూరా శివాజీ విగ్రహాలను ఏర్పాటు చేయాలని పిలుపు
- బిజెపి రాష్ట్ర అద్యక్షులు బండి సంజయ్ కుమార్

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త :**
తెలంగాణలో రజాకార్ల పాలనను తరిమికొట్టి రామరాజ్యాన్ని స్థాపించే వరకు విశ్రమించే ప్రసక్తి లేదని బిజెపి రాష్ట్ర అద్యక్షులు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ వెల్లడించారు. ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్‌లో చత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహాన్ని బండి సంజయ్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కొనసాగుతున్న రజాకార్లను పాలనను తరిమికొడుతానని తెలిపారు. హిందు దర్మ పరిరక్షణ కోసం నిరంతరం పని చేసిన చత్రపతి విగ్రహాలను ఊరురా ఏర్పాటు చేయాలని బండి పిలుపునిచ్చారు.

## శివాలయాన్ని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నా

### మంత్రి కొప్పుల ఈశ్వర్



16వ పేజీలో...

**ధర్మపురి, ప్రభాతవార్త :**
మహాశివరాత్రి సందర్భంగా క్షేత్రంతో పాటు పలు గ్రామాల్లో గల శివాలయాలను దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.

## బ్యాంక్ ఖాతాలకు జాబ్‌కార్డుల అనుసంధానం



2లో..

**కరీంనగర్, ప్రభాతవార్త**
ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం ఉపాధి పథకం అమలుకు కొత్త నిబంధనలు ప్రవేశపెట్టింది. కూలీల జాబ్‌కార్డులను బ్యాంకు ఖాతాలకు అనుసంధానం చేస్తేనే కూలీల ఖాతాల్లో వేతనాలు జమ చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. లేని పక్షంలో కూలీలు పనులు చేసి కూడా ఉపయోగం ఉండదు. ఇంతకు ముందు ఆధార్ కార్డుల ప్రకారం కూలీల వేతనాలు చెల్లించే వారు. ఫిబ్రవరి 1 నుండి జాబ్‌కార్డులు బ్యాంకు కార్డులకు అనుసంధానం తప్పనిసరి చేశారు.

- దరఖాస్తులు చేసుకున్న వారికి జాబ్‌కార్డులు
- పనులను పర్యవేక్షిస్తున్న అధికారులు
- గ్రామాల్లో కొనసాగుతున్న ఉపాధి పనులు

## తెలంగాణలో రజాకార్ల పాలనను తరిమికొడతా

మొదటి పేజీ తరువాయి...

హిందు దర్మం కోసమే పని చేయడం నాకు ముఖ్యమని రాజకీయాల కోసం దర్మాన్ని ఉపయోగించనని దర్మం కోసం రాజకీయాలు చేస్తానని తెలిపారు. ఛత్రపతి శివాజీ హిందు దర్మ స్థాపన కోసం నిరంతరం పని చేసిన యోధుడని పేర్కొన్నారు. చిన్న పిల్లాడి వయసులో ఉన్నప్పుడు శివలింగంపై మూత్రం పోసిన మొగల్స్ పై రగిలిపోయి పెద్దాయ్యాక వారిపై యుద్ధం చేసి తరిమి కొట్టిన వీరుడు శివాజీ అని కొనియాడారు. హిందు మతం ఏ మతానికి వ్యతిరేకం కాదని అయినా హిందు దర్మాన్ని కించపర్చడం కొంత మందికి ప్యాషన్‌గా మారిందని ఆరోపించారు. పాల్లుగాళ్లు హిందు మతాన్ని కించపరిస్తే స్పందించకపోవడం అన్యాయమన్నారు. అయ్యప్పను, సరస్వతి అమ్మవార్లను కించపరిచే విదంగా వ్యాఖ్యానించినా కనీసం నిరసన కూడ తెలుపకపోవడం బాదాకరమన్నారు. శివాజీని స్ఫూర్తిగా తీసుకుని హిందు సమాజం సంఘటితం చేసే దిశగా పని చేయాలని బండి సంజయ్ పిలుపునిచ్చారు. బతికినన్నాళ్లు హిందు దర్మ రక్షణ కోసం పని చేయాలని మనం చనిపోయినా కూడ సమాజం గుర్తించేలా దర్మ కార్యం చేసినోళ్లే నిజమైన హిందువన్నారు. కష్టపడి నన్ను ఎంపీగా గెలిపించారని ఆ తరువాత రాష్ట్ర బిజెపి అధ్యక్షుడినయ్యానన్నారు. తెలంగాణలో రజాకార్ల రాజ్యాన్ని పొలిమేర దాకా తరిమికొట్టి మీరు కలలు కనసన రామరాజ్యాన్ని స్థాపించే దాకా విశ్రమించనని సంజయ్ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు లగిశెట్టి శ్రీనివాస్, అన్నల్‌దాస్ వేణు పాల్గొన్నారు.



# పుణ్య తీర్థం.. భక్త కెరటం

మొదటి పేజీ తరువాయి...

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర దేవదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి పట్టువస్త్రాలు సమర్పించారు. వేకువ జాము నుండే భక్తులు స్వామివారి దర్శనానికి బారులు తీరారు. రాష్ట్రం నలుమూలల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి ఒకరోజు ముందే చేరుకున్నారు. శివరాత్రి సందర్భంగా ఆలయంలో ఆర్జిత సేవలను రద్దుచేసి నిరంతర దర్శనాలను కల్పించారు. క్యూలైన్ల ద్వారా భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. దర్శనానికి 10 గంటల సమయం పట్టింది. దాదాపు మూడు లక్షల పైచిలుకు భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. సాయంత్రం నాలుగు గంటల నుండి శివ స్వాములకు దర్శనానికి ప్రవేశం కల్పించారు. మాల ధారణ వేసుకున్న శివ భక్తులు స్వామివారి పాటలు పాడుకుంటూ ఆటపాటలతో ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. శివనామస్మరణతో రాజన్న ఆలయం మార్మోగింది. భక్తులతో ఆలయ ప్రాంగణాలన్నీ కిక్కిరిసిపోయాయి. గుడి చెరువులో ఏర్పాటు చేసిన వాహనాల పార్కింగ్ స్థలం వాహనాలతో నిండిపోయింది. సాయంత్రం 6 గంటలకు కళ్యాణ మండపంలో స్థానాచార్యులు అప్పాల భీమాశంకరశర్మ ఆధ్వర్యంలో 365 మట్టి ప్రమిదలతో 11 మంది అర్చకులచే వైభవంగా మహాలింగార్చన గావించారు. రాత్రి 11.30 కు స్వామివారికి మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. శివరాత్రి మహోత్సవాలకు హాజరైన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం 3.30 కోట్లతో అన్ని ఏర్పాట్లు చేసిందని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. రాజరాజేశ్వరస్వామివారి దీవెనలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, కొత్తగా ఎలాంటి వైరస్‌లు ప్రజలను ఇబ్బంది పెట్టకూడదని దేవున్ని కోరినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే రమేష్‌బాబుల సహకారంతో రాజన్న ఆలయానికి అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.

### ప్రత్యేక ఆకర్షణగా శివార్చన కార్యక్రమం

ఆలయ గుడి చెరువులో సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. శివార్చన కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రముఖ కళాకారులు శివార్చన కార్యక్రమంలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించి భక్తులను మంత్రముగ్దులను చేశారు.

### జాతరకు భారీ పోలీస్ బందోబస్తు

మహాశివరాత్రి జాతరలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రెండు వేల మంది పోలీసులతో భారీ భద్రత చేపట్టారు. జిల్లా ఎస్పీ కాలినడకన ఆలయ పరిసరాల్లో కలియతిరుగుతూ జాతర జరుగుతున్న తీరును ఎప్పటికప్పుడు పరిశీలించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్, జడ్పీ చైర్‌పర్సన్ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, కాంగ్రెస్ నాయకులు ఆది శ్రీనివాస్, బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, టీఆర్ఎస్ నాయకులు మనోహర్‌రెడ్డి తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు.









## బ్యాంకు ఖాతాలకు జాబ్ కార్డుల అనుసంధానం

మొదటి పేజీ తరువాయి...

సంబం ధిత ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పూర్తి స్థాయిలో ఈ ప్రక్రియ ను పూర్తిగావించి ఉపాధి పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నారు. గ్రామాల్లో కూలీలకు పనులు కల్పించే నిమిత్తం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు కొనసాగుతున్నాయి. గత 10 రోజులుగా పనులు వేగవంతమయ్యాయి. జనవరిలోనే ఈజీఎస్ అధికారులు పనులను గుర్తించి ప్రతిపాదనలు జిల్లా స్థాయి అధికారులకు పంపారు. పనులు మంజూరు కావడంతో ప్రారంభించారు. ప్రతి సంవత్సరం వేసవి కాలం ప్రారంభమయ్యే ముందు పనులు ప్రారంభిస్తారు. వర్షాకాలం మొదలవగానే పనులునిలిపివేస్తారు. సంవత్సరంలో 100 రోజులు పనులను కూలీలకు కల్పిస్తారు. వేసవిలో పనులు దొరకక గ్రామాల్లో కూలీలు ఖాళీగా ఉంటారు. తీవ్ర ఎండలకు బయటి పనులకు వెళ్లాలంటే ఇబ్బందిగా ఉంటుంది. ఈ క్రమంలో ఉదయం వేళల్లోనే కూలీలు ఉపాధి పనులకు వెళ్లి ఎండ తీవ్రం కాక ముందే పనులు పూర్తిగావించుకుని ఇళ్లకు చేరుతారు. గ్రామాల్లో పనులు దొరకక కూలీలు వలసలు పోతుంటే వలసల నివారణలో భాగంగా పనులు కల్పించేందుకు గాను 2005, ఆగస్టు 25న అప్పటి కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టింది. గత రెండు దశాబ్దాలుగా పథకాన్ని కొనసాగిస్తుండడంతో దేశవ్యాప్తంగా లక్షలాది మంది కూలీలకు ఉపాధి కలుగుతుంది. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారితో ధనిక, బీద అనే తారతమ్యం లేకుండా జాబ్ కార్డులు మంజూరు చేసి పనులు కల్పిస్తున్నారు. ఉపాధి పనులు చేయాలనే ఆసక్తి ఉన్న వారికి దరఖాస్తు చేసుకున్న వారం, పది రోజుల్లో జాబ్‌కార్డులు మంజూరు చేస్తున్నారు. జాబ్‌కార్డులు కలిగిన ప్రతి ఒక్కరికీ 100 రోజులు పనులు కల్పిస్తూ రోజుకు రూ. 247 చెల్లిస్తున్నారు. కూలీలు రోజు చేసిన పనిని లెక్కించి అధికారులు వేతనాలు చెల్లిస్తున్నారు. ఇదిలా ఉండగా ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం ఉపాధి పథకం అమలుకు కొత్త నిబంధనలు ప్రవేశపెట్టింది. కూలీల జాబ్‌కార్డులను బ్యాంకు ఖాతాలకు అనుసంధానం చేస్తేనే కూలీల ఖాతాల్లో వేతనాలు జమ చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. లేని పక్షంలో కూలీలు పనులు చేసి కూడా ఉపయోగం ఉండదు. ఇంతకు ముందు ఆధార్ కార్డుల ప్రకారం కూలీల వేతనాలు చెల్లించే వారు. ఫిబ్రవరి 1 నుండి జాబ్‌కార్డులు బ్యాంకు కార్డులకు అనుసంధానం తప్పనిసరి చేశారు. సంబంధిత ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పూర్తి స్థాయిలో ఈ ప్రక్రియను పూర్తిగావించి ఉపాధి పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ ఏడాది పనులు, వేతనాల చెల్లింపులో కొత్త నిబంధనలు అమలు చేస్తుండడంతో కొందరు కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. అయినప్పటికీ అధికారులు వారికి అవగాహన కల్పిస్తూ పారదర్శకంగా జరిగేలా కొత్త నిబంధనలు అమలు చేస్తున్నారు. కొందరు కూలీలకు రెండు, మూడు బ్యాంకు ఖాతాలు ఉన్నాయి. వారి విషయంలో కూడా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని జాబ్‌కార్డులను బ్యాంకు ఖాతాలకు అనుస ంధానం చేసి కూలీలకు నష్టం జరగకుండా చూస్తున్నారు.

లేని పక్షంలో పనులు చేసినా వేతనం చెల్లించే అవకాశం ఉండదు. అంతే కాకుండా ఈసారి ఫీల్డ్ అసిస్టెంట్లు కూడా ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తొలగించిన ఫీల్డ్ అసిస్టెంట్లను ఈ ఏడాది విధుల్లోకి తీసుకోవడంతో నిత్యం వారు ఉపాధి పనులను పరిశీలిస్తున్నారు. కూలీల హాజరు శాతం, పనుల పూర్తి తదితర వివరాలను నమోదు చేసి వెంటనే అధికారులకు నివేదికలు పంపుతున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లతో పాటు పంచాయితీ కార్యదర్శులు కూడా పనులను పర్యవేక్షిస్తున్నారు. వారానికొకసారి పంచాయితీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బందితో అధికారులు మండల స్థాయిల్లో సమావేశాలు నిర్వహించి పనుల ప్రగతిని అడిగి తెలుసుకుంటున్నారు. దీంతో గ్రామాల్లో పనులు వేగవంతమయ్యాయి. ఇకపోతే పెరిగిన నిత్యావసర వస్తువులు, కూరగాయల ధరలకనుగుణంగా ఉపాధి కూలీల వేతనాలు రూ. 600లకు పెంచాలని ఒకవైపు పలు రాజకీయ పక్షాలు, మరో వైపు వ్యవసాయ కార్మిక, రైతు సంఘాల నాయకులు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టారు. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి కూలీల వేతనాలను రూ. 600లకు పెంచాలని ఆయా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ గ్రామాల్లో కూలీలు వలసలు పోకుండా ఉపాధి పనులు కూలీలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి.

# హరినామ స్వరంతో మారుమోగిన కనకాద్రిగుట్టలు

చంద్రుగొండ, ఫిబ్రవరి 18 – ప్రభాతవార్త: హరినామ స్వరంతో అటవీ ప్రాంతం మారుమోగిపోయింది. పల్లేరు వీరభద్ర స్వామి దర్శనానికి భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. మహాశివరాత్రిని పురస్కరించుకొని చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామశివారు అటవీ ప్రాంతం కనకాద్రి గుట్టల్లో కాకతీయ సామ్రాజ్యపు రాజు ప్రతాపరుద్రుడు నిర్మించిన అతి పురాతనమైన శ్రీ పల్లేరు వీరభద్ర స్వామి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈకార్యక్రమానికి వంశపారంపర్యంగా పూజలు నిర్వహిసునతన్న పురోహితులు విప్పర్ల వెంకట రామకృష్ణమూర్తి ఆధ్వర్యంలో శివరాత్రి వేడుకలు నిర్వహిస్తున్నారు., ఈ దేవాలయం అటవీ మార్గంలో గుట్టల ప్రాంతాల్లో ఉండటంతో ఆలయ కమిటీ అధికారులు ప్రత్యేకంగా వాహనాలు ఏర్పాటు చేసి భక్తులను కొండపైకి చేరుస్తున్నారు. కొంతమంది భక్తులు కాలినడకన ఐదు కిలోమీటర్లు నడిచి వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు. అలాగే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సబ్ ఇన్స్పెక్టర్ గ్రొపల్లి విజయలక్ష్మి బందోబస్తును ఏర్పాటు చేశారు. భక్తులందరికీ కొండపైనే భారీ అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేశారు. ఈ దేవాలయానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒరిస్సా, రాష్ట్రాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. రానరతి 12 గంట లకు నిర్వహించే స్వామివారి కల్యాణానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇంతటి ప్రాముఖ్యత ఉన్న ఈ దేవాలయానికి ప్రభుత్వ అధికారులు చిన్న చూపు చూడటంతో శిథిలావస్థకు చేరుకుంటుందని భక్తులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా ఎండోమెంట్ అధికారులు, పురావస్తు శాఖ అధికారులు, ప్రత్యేక చొరవ తీసుకొని భక్తులకు సౌకర్యార్థంగా రవాణా మార్గం, విద్యుత్ సౌకర్యం, ఏర్పాటు చేసేనత దేవాలయానికి పూర్వవైభవం, కాకతీయుల కోటను సంరక్షించుకోవచ్చని భక్తులు వేడుకుంటున్నారు. స్వామివారిని దర్శించుకున్న ప్రముఖులు జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దారా వెంకటేశ్వరరావు, జిల్లా సీనియర్ నాయకులు మాలోత్ భోజ్యా నాయక్, వైస్ ఎంపీపీ నరుకుళ్ల సత్యనారాయణ, గానుగపాడు సహకార సంఘం సొసైటీ చైర్మన్ చెవుల చందర్‌రావు, నస్సక సంపత్, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు కొడుమూరి దయాకర్, అంతటి రామకృష్ణ, ఆలయ కమిటీ బాధ్యులు బొర్రా సురేష్, హోటల్ నాగా, జర్నలిస్టు రోహిం తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి బాలిక లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

## క్రీడాకారిణి ఆశామాల్వియా



మానకొండూర్, ప్రభాతవార్త :

ప్రతిబాలిక ఒక లక్ష్మాన్ని నిర్దేశించుకుని సాధించే దిశగా సాగాలని క్రీడాకారిణ మౌంటైనర్ ఆశామాల్వియా అన్నారు. భారతదేశ పర్యటనలో భాగంగా ఆమె సైకిల్‌పై అన్ని రాష్ట్రాలలో పర్యటిస్తూ శనివారం కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం శ్రీనివాస్‌నగర్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలకు మాల్వియా



చేరు కున్నారు. ముందుగా క్రీడాకారిణికి విద్యార్థులు ఘనస్వాగతం పలికారు. ఈ సంర్భంగా కస్తూర్బాగాంధీ బాలికల విద్యాల యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బాలికలతో ఆమె మాట్లాడుతూ మహిళా సాధికారత, రక్షణతో కూడిన భారత దేశాన్ని గురించి చాటేందుకు తాను సైకిల్‌పై భారతదేశ యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాలికలు వారి లక్ష్యం కచ్చితంగా నిర్ధేశించుకోవాలని, సమస్యలు ఆ లక్ష్యం ముందు చాల చిన్నవని అన్నారు. నవంబర్ 1న గుజరాత్‌లో ప్రారంభమైన ఆశామాల్వియా సైకిల్ యాత్ర సెప్టెంబర్ 29న ఢిల్లీలో ముగియనుందన్నారు. అనంతరం కరీం నగర్‌కు సైకిల్ యాత్ర బయలుదేరి జిల్లా కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్, అదనపు కలెక్టర్ గరిమఅగర్వాల్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. క్రీడాకారిణి ఆశామాల్వియాను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, సఖి అడ్మిన్ లక్ష్మీ, కస్తూర్బా బాలికల పాఠశాల ఎస్ఓ స్వప్న పాల్గొన్నారు.

## శివనామస్మరణతో
# మార్మోగిన ఆలయాలు

మానకొండూర్, ప్రభాతవార్త :



మండలంలోని కొండపల్కల, వెల్ది, లింగాపూర్, అన్నారం, మానకొండూర్, రంగపేట, ఈదులగట్టపల్లి, ఊటూర్ గ్రామాలలో దేవాలయాలలో శివనామస్మరణతో ఆలయాలు మార్మోగాయి. ఆయాగ్రామాలలోని దేవాలయాలలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శివపార్వతుల కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. శివపార్వతుల కళ్యాణం తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలి రావడంతో శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తుల సౌకర్యం కోసం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చలవపందిళ్లు, త్రాగునీరు, పోలీస్ బందోబస్తు పలు సౌకర్యాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వెల్ది సర్పంచ్ రుద్రారం లక్ష్మీసాయికుమార్, బోట్ల కిషన్, పోలసాని దేవేందర్‌రావు, పావనిశ్రీనివాస్‌రెడ్డి, ఎలగందుల సుదర్శన్, బోళ్ల వేణుగోపాల్, పృథ్వీరాజ్, వెల్ది ఆలయకమిటీ చైర్మన్ పోలు శ్రీనివాస్, పెంచాల కిషన్‌రావు, ఆయా గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా
# మహాశివరాత్రి ఉత్సవాలు

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని శివాల యాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు తండోప తండాలుగా శివాలయాలకు చేరుకొని స్వామివారి ఆశీర్వచనం తీసుకొని తమ భక్తిని చాటారు.ఇల్లందకుంట మండలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ మునకు ఉప ఆలయమైన శివాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు కన్నుల పండుగా జరిగాయి. శివరాత్రి పర్వదినాన్ని పురస్క రించుకొని జరిపే పార్వతీ పరమేశ్వరుల కళ్యాణాన్ని చూడడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. శివాలయ ప్రాంగణం శివనామ స్మరణతో మారుమ్రోగింది. భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఆలయ ఈవో కందుల సుధాకర్ తెలిపారు. కళ్యాణాన్ని చూడడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా మండల ఎస్ఐ తోట తిరుపతి తగిన బందో బస్తును ఏర్పాటు చేశారు.

## జయ జయ మహదేవ
# శంబో శంకర

### శివ శివ శంకర భక్తవ శంకర

సారంగాపూర్,ప్రభాతవార్త



సారంగాపూర్ దుబ్బరాజన్న క్షేత్రంలో పంచాక్షరి ప్రనవ నాదం మారుమోగుతుండగా దుబ్బరాజన్న ఆలయం చుట్టుభక్తులు జయ జయ మహదేవ శివ శివ భక్తవ శంకర ఓం నమశ్శివాయ నినాదాలతో దుబ్బ రాజన్న ఆలయం పరవశించి పోయింది దుబ్బ రాజన్న పున్య క్షేత్రంలో



మహశివరాత్రి సందర్భంగా భక్తుల పత్యేక పూజలుఅభిషేకాల తో ముక్కంటేశ్వరుడు మురిసి పోయాడు శివ దినాన్ని పురష్కరించుకోని శనివారం పెంబట్ల కోనాపూర్ దుబ్బరాజన్న ఆలయంలో స్వామి నామా స్మరణ మారు మ్రోగాయి. ఆలయ వేదపండితులు అభిషేకం బిల్వార్చన క్షిరాభిషేకము పంచామృతాభిషేకం కలష స్థాపన తదితర పూజలు నిర్వహించారు. దుబ్బరాజన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు.. మహ శివరాత్రి సందర్బంగా దుబ్బ రాజేశ్వర స్వామి ని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఎమ్మెల్సి జీవన్ రెడ్డి, జిల్లా గ్రాంధాలయ చైర్మన్ చంద్రశేఖర్ గౌడ్, బిజెపి నాయకులు శైలెందర్ రెడ్డి, తదితరులు దర్శించుకోని పత్యేక పూజలునిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక దర్మకర్త పోరండ్ల శంకరయ్య, ఈఓ శాంతా రెడ్డి, ఎంపిపి కోల జమున శ్రీనివాస్, జడ్పిటిసి సభ్యులు మనోహర్ రెడ్డి, సర్పంచులు జమున ,రాజన్న. రమేష్, తదితరులుపాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## వైభవంగా శివపార్వతుల
# కళ్యాణమహోత్సవం

### పట్టు వస్త్రాలు సమర్పించిన పోలాడి రామారావు

మానకొండూర్, ప్రభాతవార్త :



మండలపరిధిలోని గంగిపల్లి-వన్నారం గ్రామాల మధ్య పచ్చని పొలాల మధ్య వెలసిన శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామి కళ్యాణమహోత్సవం అంగరంగ వైభవంగా కన్నుల పండువగా ఆయయ ధర్మకర్త రెడ్డి సంపత్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. గంగిపల్లి సర్పంచ్ శాలినిసాగర్, వన్నారం గ్రామసర్పంచ్ పోలాడి కవితవంశీధర్‌రావు, గంగిపల్లి ఉపసర్పంచ్ తాల్లపల్లి సంపత్‌కుమార్‌గౌడ్‌లతో కలిసి రైతు సంఘాల నాయకుడు సీనియర్ సిటిజన్ పోలాడి రామారావు శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి ముత్యాల తలంబ్రాలు,పట్టువస్త్రాలు స్వామివారికి సమర్పించారు. శివపార్వతుల కళ్యాణం ప్రతియేటాలాగే గంగిపల్లి, వన్నారం గ్రామాల ప్రజలు ఆనవాయితీగా ప్రత్యేక పూజలు నిర్వహించి శివపార్వతుల కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. మానకొండూర్, శంకరపట్నం, తిమ్మాపూర్, వీణవంక మండలాల పరిధిలోని గ్రామాల ప్రజలు తరలి వచ్చి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆదివారం దేవాలయంలో బోనాలు, పట్నాలు కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మానకొండూర్ ఏఎస్సైగా రాజయ్య బాధ్యతలు

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూర్ పోలీస్ స్టేషన్ ఏఎస్సై గా మొగిలి రాజయ్య శనివారం బాధ్యతలు చేపట్టారు. మొగిలి రాజయ్య 1992 సంవత్సరంలో కానిస్టేబుల్‌గా పోలీస్ శాఖలో ఉద్యోగం సాధించారు. గోదావరిఖని వన్‌టౌన్, ముస్తాబాద్, కరీంనగర్ ట్రాఫిక్, కరీంనగర్ త్రీటౌన్, పలు పోలీస్ స్టేషన్లలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించారు. కానిస్టేబుల్ నుండి హెడ్‌కానిస్టేబుల్‌గా 2012లో పదోన్నతి పొందారు. హెడ్‌కానిస్టేబుల్‌గా పదోన్నతితో సిసిఎస్ కరీంనగర్‌లో విధులు నిర్వహించి బదిలీపై మానకొండూర్ హెడ్ కానిస్టేబుల్‌గా 2017లో బాధ్యతలు చేపట్టారు. మండల ప్రజలకు చేస్తున్న సేవలను ఉన్నతాధికారులు గుర్తించి హెడ్‌కానిస్టేబుల్ నుండి 2021లో ఏఎస్సైగా పదోన్నతి పొందారు. బసంత్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు ఏఎస్సైగా బదిలీపై వెళ్లారు. రెండేళ్ల అనంతరం మళ్లీ మానకొండూర్ ఏఎస్సైగా మొగిలి రాజయ్య బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టారు.

## మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులకు పండ్లు పంపిణీ

హాజీపూర్, ప్రభాతవార్త

హాజీపూర్ మండలంలోని రాపల్లి గ్రామంలో గోదావరి నది తీరాన మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పుణ్యస్నానాలు ఆచరించేందుకు వచ్చిన భక్తులకు నడిపెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ ఆనే మల్లేష్, మాజీ వైస్ ఎంపీపీ మందపల్లి శ్రీనివాస్‌తో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై భక్తులకు పండ్లు అందజేశారు. ఉపవాస దీక్షలు పాటిస్తున్న భక్తులకు పండ్లను పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం, ఉపసర్పంచ్ నర్సయ్య, బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకట రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం మండల ప్రధాన కార్యదర్శి గుండా హరీష్ గౌడ్, నాయకులు బొడ్డు పోచయ్య, స్వామి రెడ్డి, శంకరయ్య, ప్రశాంత్, అబ్దుల్లా, శ్రవణన, నిఖిల్, ప్రవీణ్, కందుల తిరుపతి గ్రామస్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# హర హర మహాదేవ శంభో శంకర

**- ఓం నమఃశివయా... అంటూ మార్మోగిన ఆలయాలు**
**- ఘనంగా మహాశివరాత్రి వేడుకలు**
**- భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు**

కోరుట్ల, ప్రభాతవార్త

మాఘ బహుళ త్రయోదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మహాశివరాత్రి వేడుకలు కోరుట్ల శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రాచీనాలయం మహాదేవస్వామి దేవాల యంతో పాటూ నగరేశ్వర, శివమార్కండేయ కోటినవదుర్గ, శ్రీరామేశ్వర, నందీశ్వర,



సత్య అభయాంజనేయ స్వామి దేవాలయాలలో ఉదయం నుండి భక్తుల రాకతో కిటకిటలాడాయి. పరమేశ్వరునికి వేదోక్తంగా రుద్ర, నమక, చమకాలతో అభిషేకాలను అర్చకులు నిర్వహించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకొని బిల్వపత్రి, గోగుపూలు, కందగడ్డల నివేదనలతో అర్చనలు చేశారు. వేడుకల్లో కోరుట్ల ఎమె ్మల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, మున్సిపల్ చైర్మెన్ అన్న ం లావణ్యఅనీల్‌లు పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించుకున్నారు.



**కన్నుల పండువగా శివపార్వతుల కళ్యాణం...**

మహాశివరాత్రి సందర్భంగా పట్టణంలోని మహదేవస్వామి, శివమార్కండేయ, నగరేశ్వర, రామేశ్వర ఆలయాలలో శివపార్వతుల కళ్యాణం కన్నుల పండువగా జరిగింది. ఈ మేరకు వేద పండితులు శాస్త్రోక్తంగా శివపార్వతుల కళ్యాణాన్ని నిర్వహించారు. అర్ధరాత్రి లింగోద్భవ కాల ప్రత్యేక పూజలు అన్ని దేవాలయాల్లో వైభవంగా జరిగాయి. ఈ మేరకు శ్రీ పిన్నంశెట్టి కళాక్షేత్రం విద్యార్థులచే భరత నాట్య ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార యక్రమాల్లో ఆయా దేవాలయాల నిర్వాహకులు, కౌన్సిలర్లు, పలు పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**మండలంలో...**

కోరుట్ల రూరల్: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని సంగెం గ్రామంలో గల సంగమేశ వ్రాలయంలతో పాటూ ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో ఉదయం నుండి ప్రత్యేక పూజలు, అభిషేకాలు శనివారం నిర్వహించారు. సంగెం, నాగులపేట, అయిలాపూర్, యూసుఫ్‌నగర్, పైడిమడుగు శివాల యాల్లో శివపార్వతుల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకోగా, ఆలయ పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, భక్తులు, పలు పార్టీల, యూత్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**మేడిపల్లిలో...**

కోరుట్ల : మండల కేంద్రంలోని పాటూ మండలం లోని తొంబర్రావుపేట్ గ్రామాల్లో శనివారం మహాశివరాత్రి వేడుకలు ఘనంగా



జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు, కళ్యాణం నిర్వహించారు. అలాగే తొంబరావుపేటలోని శివాలయంలో శివపార్వతుల కళ్యాణం కన్నులపండువగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో .డ్ప్టీసీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఆయా పార్టీల నాయకులు, ఆయా ఆలయాల నిర్వాహకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**కథలాపూర్‌లో...**

కథలాపూర్ : మండలంలోని పోతారం గ్రామ శివారులోని లోంకరామేశ్వర ఆలయంతో పాటూ ఆయా గ్రామాల్లో మహాశివరాత్రి ఉత్స వాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో అర్చకులు ఉదయం నుండి అర్ధరాత్రి వరకు ప్రత్యేకపూజలు, అభిషేకార్చనలు జరిపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, భక్తులు, పలు పార్టీల, యూత్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత

రామగిరి,ఫిబ్రవరి18,ప్రభాతవార్త

మండలంలోని వివిధ గ్రామాల్లోకి అనుమతులు లేకుండా అక్రమ ఇసుకను ట్రాక్టర్లో తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను మైనింగ్ శాఖలోని ప్రత్యేకా సిబ్బంది శనివారం తెల్లవారు జామున సెంటినరీకాలనీలో పట్టుకున్నారు. వివరాల్లోకి వేళ్ళితే ముత్తారం, ఖమ్మంపల్లి, గుంజపడుగు, మంథని, విలోచవరం, పోతారం, గోపాల్‌పూర్, గ్రామాల్లోంచి నిత్యం పదులసంఖ్యాలో వస్తున్నాయి. ఈక్రమంలో ఇటీవలే పలుకథనాలు రావడంతో పాటు సంబంధిత అధికారుల ఆదేశాలతో 5ఐదు రోజుల క్రింతమే ఐదు ట్రాక్టర్లను పట్టుకొని ఒక్కొక ట్రాక్టర్‌కి రూ.5వేల జరిమాన విధించారు. అదే విధంగా మండలంలోని మైనింగ్‌శాకలోని ప్రత్యేకసిబ్బందిని టీంలో ఒక్కరిని తప్పా అందరిని మార్చారు. ఈక్రమంలో రెండు రోజులు ఆగిన ఇసుక దందా మళ్ళీ యధావిధిగా



కొనసాగుతుంది. అయితే నూతనంగా మండలంలోని నియమకమైనా మైనింగ్‌శాఖలోని ప్రత్యేక సిబ్బంది ప్రత్యేక నిఘాతో శనివారం తెల్లవారుజమున అనుమతులు లేకుండా అక్రమ ఇసుకను ట్రాక్టర్లో తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని స్థానిక పోలీస్‌స్టేషనుకు తరలించారు. మరీ వీటికి ఏంత ఫైన్ వేస్తారో తెలియరాలేదు. అదే విధంగా ఒక్క వారంరోజుల వ్యవధిలోనే ఏడు ట్రాక్టర్లో అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను ట్రాక్టర్లను పట్టుకున్నారంటే నిత్యం అంకిత భావంతో మండలంలోని మైనింగ్ శాఖలోని ప్రత్యేక సిబ్బంది పని చేస్తే ఎన్ని అనుమతులు లేని ఇసుక ట్రాక్టర్లను పట్టుకుంటాకోవాలని, కేవలం దిన పత్రికల్లో కథనాలు వస్తేనే రెండుమూడు రోజులు నిఘా వేస్తున్నారే తప్పా నిత్యం నిఘాను కొనసా గిస్తాలేరని ప్రజల్లోంచి అభిప్రాయం వ్యక్తమైతుంది. అదే విధంగా నిత్యం నిఘాతో సిబ్బంది పని చేస్తే ప్రభుత్వంకు లక్షల్లో ఆదాయం వస్తుందని ప్రజల్లోంచి అభిప్రాయం వినిపింస్తుంది.

**ధ్రువికరణకు అందుబాటులోకి రాని స్థానిక మైనింగ్ సిబ్బంది,**

అయితే శనివారం రామగిరి మండలంలోని అనుమతులులేని ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్న అంశంపై తదితర వివరణలకు అధికారికంగా ధ్రువికరణకు మండలంలోని మైనింగ్ శాఖలోని ప్రత్యేక సిబ్బంది లోని తిరుపతిని పలుమార్లు సంప్రదించిన అందుబాటులోకి రాలేదు.

## మార్మోగిన శివనామస్మరణ

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని జగత్ మునీశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా శనివారము లోక కళ్యానార్థం శ్రీ గోవిందా మాండ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్రసేమి వారి కళ్యాణ మహోత్స వం ఆశ్రమ పీఠాధిపతులు బసవత్తుల రాజమౌళిశ్వర స్వాముల వారి పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. శివనామస్మరణతో ఆలయం మార్మోగింది. మండలంలోని ఆయా గ్రామాల నుండి భక్తులు తండోపతండాలుగా వచ్చి శివుని దర్శించుకుని తమ మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాల్వశ్రీరాంపూర్ ఎంపీపీ నూనెటి సంపత్ యాదవ్,జెడ్పిటిసి వంగుల తిరుపతిరెడ్డి,సింగల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డిలు కాల్వశ్రీరాంపూర్ మాజీ జెడ్పిటిసి గోపగోని సారయ్య



గౌడ్‌లు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు ఉత్స వ కమిటీ చైర్మన్ అలుగువెల్లి రాంరెడ్డి అభివృద్ధి కమిటీ చైర్మన్, మాదాడి రాజిరెడ్డి, కమిటీ సభ్యులు ముల్కల్ల గోవర్ధన శాస్త్రి, మునిందర్, జగన్,సిరికొండ శ్రీనివాస్, భక్తులు అధిక సంఖ్యాలో పాల్గొన్నారు.




## పిల్లలకు ఉచిత వైద్య శిబిరం

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్లలోని కేజీబీవీ, కథలాపూర్‌లోని కేజీబీవీ, మేడిపల్లిలోని కేజీబీవీ పాఠశాలలోని విద్యార్థినీలకు పట్టణంలోని సాయిరాం పిల్లల ఆస్పత్రి, మెటర్నరీ నర్సి ంగ్‌హోం‌ల ఆధ్వర యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు అనురాధవేణుగోపాల్‌లు విద్యార్థినీలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి సుమారు 60వేల విలువ గల మందులు, ప్రోటీన్ ఫౌడల్‌లను ఉచితంగ అందజేశారు.

## మండలంలో శివపార్వతులను దర్శించుకున్న ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి

**-- వీణవంకలో కళ్యాణానికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్సీ**
**-- ఘన స్వాగతం పలికిన ఆలయ కమిటి**

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలంలోని నర్సి ంగాపూర్ లోని ఉమా మహేశ్వరలను, చల్లూరులోని శివ పార్వతులను, ఘన్ముకులలోని ఉమా మహేశ్వరలను, చల్లూరులోని శివపార్వతులను, ఘన్ముకులలోని మల్లిఖార్జున స్వామి ఆలయంలో మల్లన్నను ఎమ్మెల్సీ, విప్ పాడి కౌశిక్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా వీణవంక శివాలయ కమిటి ఎమ్మెల్సీ ని వాయిద్యాల నడుమ ఘన స్వాగతం పలికారు. అనంతరం శివపార్వతులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కళ్యాణానికి పట్టు వస్త్రాలు సమర్పించగా ఆలయ కమిటి చైర్మన్ రామిడి శ్రీనివాస్‌తో వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్‌లు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆయన వెంట ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి, జడ్పిటిసి వనమాల సాధవ రెడ్డి, విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి, మాజీ విండో చైర్మన్ గంగాడి తిరుపతి రెడ్డి, జమ్మికుంట మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి, వీణవంక సర్పంచ్ నీల కుమార్, ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్, ఉప సర్పంచ్ భాను చందర్, విండో డైరెక్టర్ కావ్య శ్రీనివాస్ రెడ్డితో పాటు వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త :

ఛత్రపతి శివాజీ మహారాజ్ జన్మదినం సందర్భంగా కాగజ్‌నగర్ పట్టణంలోని స్థానిక లారీ చైరస్తాలోని శివాజి చౌక్‌లో ఆదివారం ఉందయం 10 గంటలకు జెండా ఆవిష్కరణ ఉంటుందని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్‌ఎస్‌ఎస్ కరీంనగర్ విభాగం సేవా ప్రముఖ మాదవరం రంగస్వామి పాల్గొంటారని వారిచే జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమానికి హిందూ బంధువులు అధిక సంఖ్యాలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భజరంగ్ దళ్ జిల్లా కన్వీనర్ శివగౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

జగిత్యాల వార్త

# బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలి

## పోలీస్ స్టేషన్ పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలి
## జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్ సందర్శించిన జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*
పోలీస్ స్టేషన్‌లోని పరిసరాలు ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు.శనివారం జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్‌లను సందర్శించి స్టేషన్ రికార్డ్స్ ను,స్టేషన్ పరిసరాలను,పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది నిర్వహిస్తున్న విధులను తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్ ఆవరణలో వాహనాల పార్కింగ్ ప్రదేశాలు,రిసెప్షన్,స్టేషన్ రైటర్,టెక్ టీమ్,ఎస్‌హెచ్‌వో,మెస్ రెస్ట్ రూమ్,లాక్‌అప్ రూమ్‌లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పీ భాస్కర్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్



పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పోలీస్ స్టేషన్‌లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు,వారు ఏఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు.అలాగే కోర్టు విధులు నిర్వహించే అధికారుల రూమ్‌లో రికార్డ్స్ భద్రపరచుట,5ఎస్ అమలు తీరును పరిశీలించారు.పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్,పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని,పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్‌గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు.డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24న7 గస్తీ నిర్వహించాలని,సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాల పూర్తి సమాచారం సిబ్బంది అందరి దగ్గర ఉండాలని,తరచూ గ్రామాలను సందర్శించి సైబర్ నేరాలు,ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కల్పించాలని అన్నారు.ప్రజలకు ఎప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని,ప్రజా పిర్యాదులలో ఎటువంటి జాప్యం



చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు.

# శివాలయంలో ఎమ్మెల్సీ ప్రత్యేక పూజలు

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల మండలం పొలాస పొలేశ్వర స్వామి శివాలయంలో శనివారం మహాశివరాత్రి సందర్భంగా కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా అర్చకులు జీవన్ రెడ్డి పేరిట అర్చన చేశారు.శాలువాతో సన్మానం చేశారు.స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేసి,ఆశీర్వచనాలు అందజేశారు.వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జున్ను రాజేంధర్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుండ మధు,కాంగ్రెస్ నాయకులు,గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి వేడుకలు

*మల్లాపూర్ - ప్రభాతవార్త :*
మండలంలోని సిరిపూర్ గ్రామంలో సర్పంచ్ భూక్య గోవింద్ నాయక్ ఆధ్వర్యంలో శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్లాపూర్ జడ్పిటిసి సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిడిఒ రాజశ్రీనివాస్, మండల రైతు సమన్యాసమితి అధ్యక్షుడు జీవన్‌రెడ్డి, గ్రామ కార్యదర్శి రంజిత్, గ్రామ గిరిజన సంఘాల పెద్ద మనుషులు నునావత్ పెద్దరాజు, బాదావత్ రాము, భూక్య తిరుపతి, నునావత్ ఆజు, సబావత్, మల్లేష్, భూక్య అర్జున్, నవీన్, అనిల్, చంద్, చన్నిరాజు, తదితరులు పాల్గొన్నారు

# ఓదెల మల్లన్నకు ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే విజయ రమణారావు

*ఓదెల, ప్రభాత వార్త:*
మహాశివరాత్రి పర్వదినాన పురస్కరించుకుని ఓదెల మండలంలోని ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున దేవాలయాన్ని దర్శించుకుని అలాగే ఉప్పరపల్లి, శివగట్టు మల్లిఖార్జున స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయ రమణారావు ను ఆలయ ధర్మకర్తలు ఆలయ ఈవో బి. సదయ్య ఆహ్వానించి వారికి కండువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ.... మహా శివరాత్రి పర్వదినాన కోరగానే వరాలిచ్చే ఓదెల మల్లిఖార్జున స్వామిని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు చేసుకోవడం జరిగింది. ఈ ప్రాంత హృదయం ఓదెల మల్లిఖార్జున స్వామి మహా శివరాత్రి నాడు కానీ ఉగాది పర్వదినాన గానీ ఈ ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలోవచ్చి ఈ ప్రాంత ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ



సంతోషాలతో ఉండాలని ఓదెల శ్రీ మల్లిఖార్జున స్వామిని వేడుకున్నారు. ఈ ప్రాంతం నుండి పెద్ద ఎత్తున ఇసుక తరలిపోతుంది. గతంలో కూడా ఓదెల శ్రీ మల్లిఖార్జున స్వామి ముందు ప్రమాణం చేయడం జరిగింది. శనివారం శివరాత్రి పర్వదినాన అధికార పార్టీ నాయకులది మనసు మారి మానేరు ఇసుక తరలిపోకుండా చేసి ప్రజలను కాపాడాలని పదే పదే చేప్తున్నారు. అదే విధంగా ఓదెల శ్రీ మల్లిఖార్జున స్వామి భూములు ఎంత ఉన్నాయో ప్రస్తుతం ఉన్న భూములు అన్యాక్రాంతానికి గురికాకుండా ఈ ప్రాంత అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు చూసుకునే బాధ్యత వహించాలని ఈ మహాశివరాత్రి పర్వదినాన వారిని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, పుప్పాల శంకర్, సింగిల్ విండో డైరెక్టర్లు ఆళ్ళ సుమన్ రెడ్డి, బొంగోని శ్రీనివాస్ గౌడ్, గాజమేన సదయ్య, సొప్పరి రాజయ్య, పడాల రాజు, నీళ్ళ శ్రీనివాస్, ముంజల రాజేశం రెడ్డి, రజనీకాంత్, కంకణాల భాస్కర్ రెడ్డి, పిట్టల నరసింగం, నాగపురి రవి, తీగల సదానందం, మీనుగు సంతోష్, గుగులోతు నిమ్మ లింగేష్, హరికాంత్, అరుణ్, అయోధ్య, రాజయ్య, గట్టయ్య, శ్రీకాంత్, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయానికి ఉత్సవ కమిటీ లేకపోవడం రాజన్నను విస్మరించడమే

**- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాస్**

*వేములవాడ, ప్రభాతవార్త :*



మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రాజన్న ఆలయానికి ఉత్సవ కమిటీ లేకపోవడం రాజన్నను విస్మరించడంగా భావిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్ అన్నారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రాజన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణలోనే రాజన్న ఆలయానికి యేటా 100 కోట్ల రాబడి ఉన్నా రాజన్న ఆలయాన్ని చిన్నచూపు చూడడం సరైంది కాదన్నారు. ఏ గ్రామాల్లో అయినా గ్రామ దేవతల జాతరలకు ఉత్సవ కమిటీ వేస్తారు కానీ ఇంతపెద్ద దేవాలయానికి మహాశివరాత్రి జాతరకు ఉత్సవ కమిటీ వేయకపోవడం సరికాదన్నారు. గత ఎనిమిది సంవత్సరాల నుండి రాజన్న ఆలయానికి పాలకవర్గం లేకపోవడం చూస్తే స్థానిక ఎమ్మెల్యేకు పోటీ నాయకత్వం ఎదురవుతాదనే వేయడం లేదని భావిస్తున్నట్లు తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా అందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండి పాడిపంటలు సమృద్ధిగా ఉండి రైతుల జీవితాల్లో వెలుగులు నిండాలని రాజన్నను వేడుకున్నట్లు తెలిపారు.

# మల్యాలలో ఘనంగా శివపార్వతుల కళ్యాణోత్సవం

*మల్యాల, ప్రభాత వార్త:*



మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మల్యాల మండలంలో పలు శివాలయాలలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. మల్యాల మార్కేండేయ ఆలయంలో స్వామివారి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. మేడంపల్లి గ్రామంలో గల శ్రీ వరప్రసాద శివ నాగ దేవత ఆలయంలో కూడా మహాశివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగదేవత వద్ద శివలింగానికి మహా రుద్రాభిషేకం నిర్వహించారు. అంతేకాకుండా ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదిక వద్ద శ్రీ స్వామి వారి ఉత్సవ మూర్తులకు కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హజరై శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు ఎదులాపురం భూపతి, అర్చకులు వెంకటచారి పాల్గొన్నారు.

# శ్రీ మల్లిఖార్జున స్వామి ని దర్శించుకున్న ఎమ్మెల్యే దాసరి

*ఓదెల, ప్రభాత వార్త:*



ఓదెల మండలంలోనే పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి ఆలయంలో మహాశివరాత్రి ని పురస్కరించుకుని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆలయానికి చేరుకోగా ఆలయ చైర్మన్ మేకల మల్లేశం యాదవ్, ఈవో బి. సదయ్య, అర్చకులు వారికి పూర్ణకంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామివారికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ..... ప్రజలంతా ఆయురారోగ్యాలతో పాడి పంటలతో సుఖసంతోషాలతో ఉండాలని ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, నాయకులు ఆకుల మహేందర్, ధర్మకర్తలు డాక్టర్ సతీష్, దాసరి రాజన్న, మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, చింతం వెంకటస్వామి, నాయకులు బోడకుంట నరేష్, తీర్థాల కుమార్, బుద్ధే పోశెట్టి, పోలోజు రమేష్, మహేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.



మెటుపల్లి వార్త

## బిఎస్పీ కార్యవర్గం ఏర్పాటు

రామడుగు ప్రభాతవార్త:




బహుజన్ సమాజ్ పార్టీ సీనియర్ నాయకులు కనకం వెంకటేశం మండల కోశాధికారిగా రాగల్ల సంపత్‌ను రామడుగు గ్రామ సెక్టార్ ఇంచార్జీగా నియమిస్తున్నట్లు పార్టీ మండల అధ్యక్షురాలు భూత్కురి కాంత శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కోశాధికారి వెంకటేష్ సెక్టార్ ఇంచార్జీ సంపత్‌లుమాట్లాడుతూ రానున్న రోజుల్లో బహుజన్ సమాజ్ పార్టీబలోపేతం కోసం కృషి చేస్తామని తమపై ఎంతో నమ్మకంతో పార్టీలో బాధ్యతలు అప్పగించిన అధ్యక్షురాలు భూత్కురి కాంతకు ధన్యవాదాలు తెలిపారు.

## వైభవంగా శివరాత్రి వేడుకలు

రామడుగు ప్రభాతవార్త:



శివుడికి ప్రీతి పాత్రమైన మహాశివరాత్రి పండగ పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు మహాశివరాత్రి వేడుకలను అంగరంగవైభవంగా జరుపుకున్నారు. షానగర్ గ్రామంలోని రాజరాజేశ్వర ఆలయంలో వేదిర, వెలిచాల, గోపాల్‌రావుపేట, రామడుగు గ్రామాల్లోని శివాలయాల్లో శివుడికి వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకం చేశారు.

## ఎమ్మెల్సీ పై ఈటల చేసిన వ్యాఖ్యలు సరికాదు

### -- ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు

వీణవంక, ప్రభాత వార్త:



ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డిపై హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ చేసిన వ్యాఖ్యలు సరికాదని వీణవంక మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ ఆరోపించారు. శనివారం వీణవంక మండల కేంద్రంలో ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... శుక్రవారం లస్మక్కపల్లి లో జరిగిన బిజెపి సమావేశంలో ఈటల భరోసా పేరుతో భయపడే యాత్రలు చేస్తున్నాడని, హుజురాబాద్‌లో గెలిచి 16 సంవత్సరాలు కావస్తున్నా ఎలాంటి అభివృద్ధి చేయక, అభివృద్ధి చేస్తున్న వారిపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కేసీఆర్‌పై పోటీ చేస్తానని పగలు, ప్రతీకారాలతో చెప్పడం తప్ప అభివృద్ధి చేసింది ఏమి లేదన్నారు. గతంలో ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు చెక్ డ్యాం పూర్తి దెబ్బతిన్నది, అప్పుడు రైతులు వేసుకున్న ఎలాంటి సాయం చేయని ఈటల కేసీఆర్, బిఆర్ఎస్ పార్టీపై మాట్లాడడం సిగ్గుచేటని విమర్శించారు. ఈ సమావేశంలో వెంకట్ రెడ్డి, కిషన్ రెడ్డి, సంపత్, శ్రీనివాస్, సమ్మయ్య, రాజయ్య, శంకర్, రవి, గణేష్ లు పాల్గొన్నారు.

# డివిజన్‌లో వైభవంగా మహాశివరాత్రి పర్వదినం

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా మెట్‌పల్లి డివిజన్‌లోని మెట్‌పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాలోని ఆలయాలన్ని శివ నామ స్మరణతో శనివారం మారుమ్రోగాయి. ఈ సందర్భంగా పట్టణంలోని ఆరపేటలోని స్వయంభూ శివాలయంలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు వేద పండితుల ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చరణాల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే స్వామి వారికి అభిషేకాలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కాగా భక్తులు



ఓంకారేశ్వర ఆలయంలో శివరాత్రిని శివునికి పంచామృతంతో అభిషేకం, ప్రత్యేక పూజలు, అర్చనలు పురోహితులు వేద మంత్రోచ్చరణాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కోట సుమన్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి పలు సౌకర్యాల్ని కల్పించారు. భక్తులకు క్యూ లైన్ ఏర్పాటు చేయగా భక్తులు ఆధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే పట్టణంలోని ఆరపేట శివాలయంలో టిపిసిసి నేత జువ్వాడి కృష్ణారావు స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాశీబాగ్ హనుమాన్ దేవాలయంలో శివునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపారు. అలాగే ఆరపేట శివాలయంలో తెల్లవారు జామునుండే భక్తుల రద్దీ పెరిగింది. అలయంలో అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. అనంతరం ఆలయా ఆవరణలో శివునికి, పార్వతీ మాతకి శివకళ్యాణం చేశారు. అలాగే ఓంకారేశ్వర దేవాలయంలో సాయంత్రం శివకళ్యాణం చేశారు. చౌలమద్ది గ్రామ శివాలయంలో అభిషేకాలు, అర్చనలు



చేశారు. మహాశివరాత్రిని పురస్కరించుకుని భక్తులు జాగారాం చేసి స్వామి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల్లో ఆలయ కమిటిల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించగా భక్తులు ఆధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ యువజన పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం, ఆరపేట మాదిగ యువజన సంఘం అసోసియేషన్ యూత్ సభ్యులు జగదీష్, మహర్షి, శ్రీకాంత్, రిషికేష్, ఆలయ కమిటి సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

**మెట్‌పల్లిమండలంలో...వైభవంగా శివ పార్వతుల కళ్యాణం**

మెట్‌పల్లి మండలంలోని ఆత్మకూర్, వెల్లుల్ల గ్రామాల్లో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయాల్లో శివపార్వతుల కళ్యాణం శనివారం వైభవంగా నిర్వహించారు. ఆత్మకూర్ శివ మార్కండేయ ఆలయంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జాతర ఉత్సవం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు ఆధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగుల శారద మురళి, ఉప సర్పంచ్ నేరేళ్ళ శ్రీధర్, పద్మశాలి సంఘ సభ్యులు గంగుల బలరాం, మ్యాన భూమేశ్వర్, నడికట్ల సత్యం, బండి సుధాకర్, నందగిరి శేఖర్, గుంటుక రమేష్, మ్యాన శ్రీనివాస్, మ్యాన ప్రసాద్, అర్చకులు మునుగోటి మోహన్‌శర్మ, రవి శర్మ, కృష్ణశర్మ, తదితరులు పాల్గొన్నారు.

**మల్లాపూర్‌లో...**

మహాశివరాత్రిని పురష్కరించుకుని అతిపురాతన చరిత్ర కల్గిన మండల కేంద్రంలోని సోమన్నగుట్టపై శివాలయంలో ఆలయ కమిటి ఆధ్వర్యంలో శివరాత్రి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కాగా ఎంతో మంది భక్తులు భక్తి శ్రద్ధలతో భక్తులు గుట్టపైకి పాదయాత్రగా వెళ్ళి మొక్కులు తీర్చుకున్నారు. కాగా మండలంలోని కొత్తదాంరాజ్‌పల్లి గ్రామంలోని శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయంలో టిపిసిసి నేత జువ్వాడి కృష్ణరావు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు పొందారు. మహాశివరాత్రిని పురష్కరించుకుని దీక్షపరులు 41రోజులు స్వీకరించారు. అలాగే రాత్రి సమయంలో రథోత్సవం కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇట్టి రథోత్సవానికి జగిత్యాల, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి రథాన్ని



లాగి స్వామి వారి ఆశీస్సులు పొందారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాలలోని శివాలయాలలో ఆలయ కమిటి సభ్యుల ఆధ్వర్యంలో శివునికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

**ఇబ్రహీంపట్నంలో....**

మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో శివాలయాలలో మహాశివరాత్రి వేడుకలను ఆలయ కమిటి సభ్యుల ఆధ్వర్యంలో శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యుల ఆధ్వర్యంలో శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఆలయ కమిటి సభ్యులు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా మహాశివరాత్రి వేడుకలు

### -శివనామసర్మరణతో మార్మోగిన ఆలయాలు

### -భక్తుల ప్రత్యేక పూజలు

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలంలోని పలు గ్రామాల్లో వైభవంగా మహాశివరాత్రి వేడుకలను నిర్వహించారు.శనివారం ఉదయం నుంచే ఆలయాలన్నీ శివనామసర్మణతో మార్మోగాయి. భక్తులు ప్రత్యేక పూజలు చేసి, స్వామి కృపకు పాత్రులయ్యారు. మండలంలోని నిజామాబాద్ గ్రామ శివారు మూలవాగు వద్ద ఉన్న శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో సర్పంచ్ కేతిరెడ్డి అరుణ, వైస్ ఎంపీపీ వంగపల్లి సుమలత, మాజీ సెస్ చైర్మన్ కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సర్పంచ్ దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం స్థానికులు భక్తులకు అన్నదానం నిర్వహించారు. అదేవిధంగా వట్టిమల్ల, మరిమడ్ల గ్రామాల్లో ఉన్న శివాలయాలు భక్తులతో కిటకిటాలడాయి.

## మండలాన్ని ఆదర్శంగా నిలపాలి

### -భీం ఆర్మీ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండ లాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలపాలని రాజన్న సిరిసిల్ల జిల్లా భీం ఆర్మీ అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్ అన్నారు. శనివారం మండలంలోని సుద్దాల గ్రామంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతాన్ని 50 ఏళ్లు ఒకే కుటుంబాన్ని చెందిన వ్యక్తులే ఎమ్మెల్యేలుగా పరిపాలన సాగించినప్పటికి, ఎలాంటి అభివృద్ధి పథంలో మండలాన్ని తీసుకవెళ్లాలేదన్నారు. మండలానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాలతో పాటు బీసీ బాలికల గురుకుల పాఠశాల, ఇంటర్ విద్యార్థులకు ఎస్ఎంహెచ్ హాస్టల్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో 9 నుంచి 10వ తరగతి వరకు పెంచాలన్నారు. మండలానికి ప్రతి గ్రామానికి పూర్తి స్థాయిలో రహదారుల అనుసందానం చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న మూలవాగు పై వంతెనలు నిర్మించా లన్నారు. నిరుపేదలకు డబుల్ బెడ్ రూంలు మంజూరు చేయాలన్నారు. మండలంలో అన్ని వసతులు కల్పించాలని, లేని యెడల డిమాండ్లను పరిష్కరించుకోవడానికి ఉద్యమం చేస్తా మన్నారు. ఈ సమావేశంలో జాషువా, ప్రణయ్, రఘు, రాజు, మహేందర్, కళ్యాణ్,సురేష్, గోపీలు ఉన్నారు.

# శివ నామ:స్మరణతో మార్మోగిన శివాలయాలు

*పెన్‌పహాడ్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:*

మండలంలోని శివాలయాలన్ని శనివారం మహాశివరాత్రి సందర్భంగా శివ నామస్మరణతో మార్మోగాయి. మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామంలోని కాకతీయుల నాటి శ్రీ త్రికూటేశ్వర ఆలయంలో, అనంతారం, పెన్‌పహాడ్ శంబూలింగేశ్వర ఆలయాలు, లింగాల గ్రామంలో శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర భక్తంజనేయ, నారాయణగూడెం గ్రామంలో కాశీ విశ్వేశ్వర అన్నపూర్ణ భక్త ఆంజనేయ స్వామి ఆలయాలు భక్తుల రాకతో కిటకిటలాడాయి. నాగులపహాడ్ శ్రీ త్రికూటేశ్వర ఆలయం పురాతన ఆలయ కావడం, కోరిన కోరికలు వెంటనే తీర్చే పేరు ఉంది. దర్శనానికి విచ్చేసిన ముఖ్యులను, ప్రముఖులను ఉత్సవ కమిటీ చైర్మన్ సంకరమద్ది నిరంజన్‌రెడ్డి,





గౌరవ అద్యక్షులు కొండ జానికిరాములు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు సన్మానించారు. రాత్రి అన్ని ఆలయాల్లో శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. నేడు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు కమిటీలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాయిలీ లక్ష్మీశ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అద్యక్షులు దొంగరి యుగందర్, నారాయణగూడెం కాంగ్రెస్ గ్రామశాఖక అద్యక్షులు నారాయణ ప్రవీణ్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు సంకరమద్ది శ్రవణ్‌రెడ్డి, ఎదుల్ల శివకృష్ణరెడ్డి, బాణాల విజయ్, ఒగ్గు సతీష్, ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

*అర్వపల్లి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:*





గుర్తు తెలియని వాహనం ఢీకొని రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన విషయం శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన సైదులు మహేస్(30) ద్విచక్ర వాహనంపై కోదాడ నుండి జాజిరెడ్డిగూడెం వస్తుండగా మండల పరిధిలోని వేల్పుచర్ల స్టేజి వద్ద గుర్తు తెలియని ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు. మహేష్ బీసీ గురుకుల పాఠశాలలో పీఈటీగా పనిచేస్తున్నాడు. రెండు రోజులు సెలవులు కావడంతో స్వగ్రామానికి వస్తుండగా ప్రమాదం జరిగింది. నెల రోజుల క్రితమే మృతుడి తండ్రి కూడా మరణించారు. దీంతో గ్రామస్తులు కన్నీరు మున్నీరయ్యారు. గ్రామంలో తీవ్ర విషాయ చాయలు చోటుచేసుకున్నాయి. మృతుని బావ ఉపేందర్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ కృష్ణమూర్తి తెలిపారు.

## కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్

## శివరాత్రి ఫ్లెక్సీల్లో వివాదం

### ఆలయ కమిటీ ఫ్లెక్సీలో పదవులు లేని వాళ్ల ఫోటోలు

### ఎంపీ ఉత్తమ్ ఫోటో లేదని ఆరోపణ

*పెన్‌పహాడ్, ఫిబ్రవరి18, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని నారాయణగూడెం గ్రామంలో ఫ్లెక్సీల పంచాయితీకి శనివారం తెరలేసింది. శనివారం శివరాత్రి సందర్భంగా గ్రామంలో సర్పంచ్, పాలకవర్గం, గ్రామంమలోని కాశీ విశ్వేశ్వర అన్నపూర్ణ సమేత భక్త ఆంజనేయ ఆలయ కమిటీలు రెండు ఫ్లెక్సీలు వేశారు. కాగా అందులో అధి అధికారికంగా పాలకవర్గం, ఆలయ కమిటీ ఫ్లెక్సీలు వేసి అందులో నల్గొండ ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఫోటోలు వేయకపోవడంతో గ్రామ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు నారాయణ ప్రవీణ్‌రెడ్డి అధికారంగా ఫ్లెక్సీలు వేసి అందులో ఎంపీ పోటోలు లేకుండా ఎలా వేస్తారని ప్రశ్నించారు. ఎంపీ పోటో లేకుండా




పాలకవర్గం పేరున పోటోలు వేదయం కాక పదవులలో లేని బీఆర్ఎస్ నాయకులు పోటోలు గ్రామానికి సంబంధం లేని వారి పోటోలు వేశారని పాలక వర్గం పేరున అలా ఎలా వేస్తారని ఆరోపించారు. దేవాలయానికి అందరూ కలిసి చందాలు ఇస్తేనే ఆలయ పూర్తయ్యిందని అన్నారు. అలాంటప్పుడు పార్టీలకు సంబందం లేకుండా పదవులు ఉన్న వారి పోటోలు మాత్రమే పెట్టాలని అన్నారు. దీనిపై కలెక్టర్‌కు పిర్యాదు చేయన్నుట్లు ప్రవీణ్‌రెడ్డి తెలిపారు.

## ప్రవాస భారతీయుడిని సన్మానించిన ఎస్ఐ

*నూతనకల్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి సుమారు మూడు కోట్లు విలువ చేసే రెండెకరాల స్థానాన్ని 10 సంవత్సరాల క్రితం మండల పరిధిలోని శిల్పకుంట్ల గ్రామానికి చెందిన ప్రవాస భారతీయులు డాక్టర్ మర్రి సత్యనారాయణరెడ్డిని శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్ఐ ప్రసాద్ మాట్లాడుతూ స్థల దాతలు ముందుకు రావడంతో వసతులు కలిగిన భవనాన్ని నిర్మించుకోవడం జరిగిందని ఇలా దాతలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. సన్మానించిన వారిలో ఏఎస్ఐ వెంకట్‌రెడ్డి సిబ్బంది పాషా వెంకట్‌నారాయణ తదితరులు ఉన్నారు.

## ప్రెస్ క్లబ్ సభ్యులకు ఘన సన్మానం

*పెన్‌పహాడ్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని నాగులపహాడ్ త్రికుటేశ్వర ఆలయంలో మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ఆలయానికి విచ్చేసిన మండల ప్రెస్ క్లబ్ కమిటీ సబ్యులను ఆలయ కమిటీ చైర్మన్ సంకరమద్ది నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ప్రెస్ క్లబ్ అద్యక్ష ప్రధాన కార్య దర్శులు ఒగ్గు సోమన్న, చెరుకుపల్లి నాగేశ్వరరావునుతో పాటు కమిటీ సబ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అద్యక్షులు కొండ జానకిరాములు, వైస్ చైర్మన్ ఒగ్గు సతీష్, మచ్చ బక్కయ్య, ప్రెస్ క్లబ్ గౌరవా ధ్యక్షులు దనియాకుల వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారులు చలిగంటి పుల్లయ్య, చట్టు వెంకటేశ్వర్లు, పాలకూరి రవి, కొలిపాక వంశీ, మీసాల నాగయ్య, బొలికొండ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ ప్రజాపంథా ఆవిర్భావ దినోత్సవాలను జయప్రదం చేయాలి

*తుంగతుర్తి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:*



ఈ నెల 22న జరిగే సీపీఐ ప్రజాపంథా ఆవిర్భావ దినోత్సవాలను జయప్రదం చేయాలని సీపీఐ ఎంఎల్ ప్రజా పంతా నాయకులు ఎర్ర అనిల్ కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో గోడ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరా డాలన్నారు. ఈ క్రమంలో పిబ్రవరి 22న ప్రజాపంథా ఆవిర్భావ దినో త్సవాలు అన్ని గ్రామాల్లో నిర్వహించాలని పిలుపునిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ ప్రజాపందా నాయకులు కాసర్ల దుర్గయ్య, ఈర్లజల వెంకన్న, గొడ్డలి నర్సయ్య, కందుకూరి కొండయ్య, వేర్పుల కరుణాకర్, పరుశరాం, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా మహాశివరాత్రి పర్వదిన వేడుకలు

*తుంగతుర్తి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:*



మహాశివరాత్రి పర్వదిన పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ప్రజలు ఎంతో భక్తిశ్రద్దలతో మహా శివరాత్రి పర్వదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. అనం తరం శివుడికి పాలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి శివ పార్వతుల కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు దేవాలయాల్లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఆలయ అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

## భక్తుల సందడితో కళకళలాడిన శివాలయాలు

*మద్దిరాల, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో మహాశివరాత్రి సందర్భంగా భక్తులు శివాలయాల్లో పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని గోరంట్ల గ్రామంమలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మల్లన్న దేవునికి అంగరంగ వైభవంగా బేరి సప్పులతో గంపలు సమర్పించిన యాదవులు యాదవుల ఆరాధ్య దైవం శ్రీ మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో భాగంగా శుక్రవారం గంపలతో ఊరేగింపు చేయడం



జరిగింది. శనివారం ఉత్సవాలలో భాగంగా జాగిలాలా ఆట సోమవారం రోజు మల్లికార్జున స్వామి వారి వేషం, కేతమ్మ వేషాలు వేసి కథ చెప్పడం జరుగుతుంది. మంగళవారం రోజున స్వామి వారి గుడి చుట్టూ ఎడ్ల పండ్లు, భక్తుల వాహనాల చుట్టూ ప్రదక్షితం చేయడం యాదవుల ఆనవాయితీ అని శ్రీ మల్లికార్జున స్వామి పూజారి ముండ్ల మల్లయ్య వివరించడం జరిగింది.



## ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

*ఆలేరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:*

ఆలేరు పట్టణ, గ్రామాల్లో మహాశివరాత్రి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. శివాలయాల్లో ఆలయాలు శివనామస్మరణతో మారుమోగాయి. ఉపవాస దీక్షలు పాటించారు. శివలింగాన్ని దర్శించుకున్నారు. ఉదయం నుండే జనంతో ఆలయాలు కిక్కిరిసిపోయాయి. కొల్లూరు గ్రామంలో టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి దంపతులకు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. కొలనుపాక కోటిలింగాలను భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయం చాలా శక్తివంతమైనది

చొప్పదండి ప్రభాతవార్త:

కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయం దేశంలోనే అత్యంత ప్రాధాన్యతమైన దేవాలయంగా తీర్చిద్దిడానికి ముఖ్యమంత్రి కెసిఆర్ ముందుకు రావడం గొప్ప విషయమని మొదటగా వంద కోట్ల జిఒను విడుదల చేసినందుకు కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల పరిధిలోని రేవెల్లి గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో 101 కొబ్బరికాయలను యువజన సంఘాల సమితి జిల్లా అద్యక్షులు బందారపు ఆజయ్ కుమార్ గౌడ్ ఆద్వర్యంలో గ్రామ ప్రజలందరూ కలిసి కొట్టారు. కొండగట్టు ఆంజనేయ స్వామి



దేవాలయం చాలా శక్తివంతమైన దేవుడని కెసిఆర్ భవిష్యత్తులో భారత రాష్ట్ర సమితి దేశం మొత్తం విస్తరించడంలో ఆంజనేయస్వామి ఆశీస్సులు ఉంటాయని కొండగట్టు అంజన్న ఆశీర్వాదంతో కొండంత బలంతో భారతదేశం మొత్తం కెసిఆర్ నామాలతో నామ స్మరణతో దేశం విలువను తొందని బందారపు అజయ్ కుమార్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొత్తూరి లింగమ్మ, ఉపసర్పంచ్ కొత్తకొండ కొమురయ్య, సింగిల్ విండో వైస్ చైర్మెన్ గజ్జల గణపతి, యూత్ అద్యక్షులు నాంపల్లి సంతోష్, అంతగిరి సతీష్, మహేష్, గ్యాజంగి అనీష్, సీపెల్లి నవీన్, మనోజ్, మణికంఠ, అనిల్, సునిల్, సిద్దార్థ, గడ్డం ప్రేమ్‌చంద్, వినయ్, కిట్టురెడ్డి, అశోక్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## శివనామ స్మరణంతో మార్మోగిన శివాలయాలు

సిరిసిల్ల టౌన్ ,ప్రభాతవార్త :



పట్టణంలోని శివాలయాలు శివనామ స్మరణతో మార్మోగినాయి. శనివారం శివరాత్రి సందర్భంగా శివాలయలలో భక్తులువేకువజామున 2 గంటల నుండి బోల శంకర్‌కు జలభిషేకం నిర్వహించారు అలయాలలో వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివనగర్ శివలయంలో శివస్వాములు ప్రత్యేక పూజలు న్విహించారు. శివనగర్ శివాలయం, విశ్వనాథ స్వామి అలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశ్వనాథ స్వామి అలయంలో ప్రత్యేక పూజలు భక్తులు నిర్వహించారు. గండలు తోలగలని గండ దీపంలో నూనే పోశారు. అయప్ప అలయంలో శని తయోదశి పూజలు నిర్వహించారు.

## శివపార్వతులను దర్శించుకున్న బల్మూరి వెంకట్

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రంలోని శివాలయంలో మండలంలోని నర్సింగాపూర్‌లోని ఉమా మహేశ్వర ఆలయంలో శివ పార్వతులను, ఘన్ముకులలో మల్లిఖార్జున స్వామిని, చల్లూరులో శివపార్వతులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కాగా వీణవంకలో ఆలయ కమిటి చైర్మన్ రామిడి శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. ఆయన వెంట పిసిసి మెంబర్ భగవాన్ రెడ్డి, హుస్సేన్, మధుకర్ రెడ్డిలు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

చందుర్తి, ప్రభాతవార్త :



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్క రించుకొని చందుర్తి మండలం మర్రిగడ్డ, ఎన్గల్ గ్రామాల్లో శివాలయాలు భక్తులతో శని వారం కిటకిటలాడాయి. ఉదయం నుండి భక్తులు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాల్లో శివ లింగాలకు నీళ్ల, పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. మర్రిగడ్డ గ్రామంలో భక్తులకు రాంరెడ్డి మల్లారెడ్డి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్, సర్పంచులు లింగంపల్లి సత్తయ్య, నేతికుంట జలపతి, నాయకులు మాడిశెట్టి ఆనందం, దారం బాల్‌రెడ్డి, శివస్వాములు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సభను విజయవంతం చేయాలి

రుద్రంగి, ప్రభాతవార్త :



ఈ నెల 19వ తేదీన ఎల్లారెడ్డిపేటలో అంబేద్కర్ విగ్రహావిష్కరణకు విచ్చేస్తున్న బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సభను విజయవంతం చేయాలని రుద్రంగి మండల అధ్యక్షుడు కట్కూరి శంకర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిమ్మాపూర్‌లో మీటింగ్ నిర్వహించుకుని కథలాపూర్‌లో లైబ్రరీ, జిమ్ సెంటర్ ఓపెనింగ్‌కు విచ్చేస్తారని, ఇట్టి కార్యక్రమంలో మండల ప్రజలు, విద్యావంతులు మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దేశవేని భూమేష్, జిల్లా కార్యదర్శి దర్శనం గంగాధర్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు బాలే నీలకంఠం, నియోజకవర్గ కోశాధికారి దయ్యాల ఉదయ్, మండల కార్యదర్శి సుంచు అనిల్ కుమార్, చందుర్తి మండల అధ్యక్షులు కోరుట్ల రమేష్, కథలాపూర్ మండల అధ్యక్షులు తెడ్డు శేఖర్, నాయకులు దేశవేని గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా క్రికెట్ పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం

ఎలిగేడు,ప్రభాతవార్త :

కేసీఆర్ జన్మదిన పురస్కరించుకొని కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన ఆల్ ఇండియా క్రికెట్ టోర్నమెంట్ పోటీలో విజయం సాధించిన ఎంఐసిసి జట్టుకు టోపీతో పాటు లక్ష రూపాయల నగదు రన్నర్ కు ట్రోఫీతో పాటు 50 వేల నగదును మంత్రి శ్రీనివాస యాదవ్‌తో కలిసి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ అందజేశారు. పోటీల్లో 198 జట్టు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఆంజనేయ గౌడ్ ఆర్టిఐ కమిషనర్ మొహమ్మద్ అమీర్ లతో పాటు కేసీఆర్ సేవాదళం కార్యకర్తలు పాల్గొన్నారు.




## వైభవంగా శివపార్వతుల కళ్యాణం

### భక్తులతో కిటకిటలాడిన సహస్ర లింగేశ్వర దేవాలయం

### పూజలు చేసిన ఎమ్మెల్యే సుంకె రవి:శంకర్

ప్రభాతవార్త,గంగాధర...



మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని గంగాదర మండలం కొండన్నపల్లి గ్రామంలో సహస్రశివలింగేశ్వర దేవాలయం శనివారం భక్తులతో కిటకిటాడింది. ఉదయం నుండి భక్తులు దేవాలయం చేరుకొని పూజలు చేశారు. కోటీ లింగాలకు నిలయంగా ఉన్న ఈ దేవాలయంలో చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్, గంగాధర జెడ్‌పిటిసి సభ్యులు ,కొండగట్టు దేవాలయం ఆలయ కమిటి డైరెక్టర్ పుల్కం అనురాధ నర్సయ్య దంపతులు పూజలు చేశారు. ఆలయ ప్రాంగనంలో ఏర్పాటు చేసిన శివపార్వతుల కళ్యాణం వైభంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అన్ని వర్గాల ప్రజలు, పిల్లలు పెద్దలు ఆలయానికి చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

## వైభవంఠ శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం కేంద్రంలోని శివాలయం లాలపల్లి శ్రీ మలత్లికార్జున స్వామి దేవాలయం రాములపల్లిలోని శ్రీ నాగలింగేశ్వర స్వామి ఆలయాల్లో మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని వేద పండితుల మంత్రచర్ల మధ్య అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. భక్తులు ఉదయాన్నే శివాయాలు ప్రత్యేక పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు. ఉదయం నుండి పుణ్య స్థానాలు ఆచరించి శివనామ స్మరణతో తన్మయం చెందారు. పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావు, ఎలిగేడు సింగిల్‌విండో చైర్మన్ గోపు విజయభాస్కర్‌రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి, సర్పంచులు బూర్ల సింధుజ, గోపు విజేందర్‌రెడ్డి, చిలుముల సౌమ్యలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నల్ల మనోహర్ రెడ్డి శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజాలు నిర్వహించి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని మొక్కుకున్నారు. కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున హాజరై కళ్యాణ మహోత్సవానికి తిలకించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా జూలపల్లి ఎస్సై ఏ.వెంకటకృష్ణ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## చింతగూడ యూత్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం

కాగజ్‌నగర్‌రూరల్, ప్రభాతవార్త :



మహాశివరాత్రి పర్వ దినాన్ని పురస్కరించుకుని ఈస్‌గాం శిమల్లన్న స్వామి ఆలయంలో జాతరకు వచ్చే భక్తులకు చింతగూడ యూత్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో చింతగూడ గ్రామ సర్పంచ్ ఆత్రం సంజీవ్, మాజీ ఎంపిటిసి సభ్యులు నికూరె నాగేందర్, గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు సాగర్, పోచ్చాలు, అవినాష్, పాషా, వినయ్, దేటి రమేష్‌బాబు, విక్రమ్, జి.సాయి, హనుమంతు, శేఖర్, ఆదే సాయి, రాజు, జి.సాగర్, దీపక్, కార్తిక్, చిరంజీవి, జి.సాగర్, శివ, శ్రీను, లక్ష్మణ్, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అధికారంలోకి రాగానే రాజన్న ఆలయ అభివృద్ధి

### - కవిత లిక్కర్ కేసుపై కేసీఆర్ నోరు విప్పాలి

వేములవాడ, ప్రభాతవార్త :



బిజెపి అధికారంలోకి రాగానే రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అన్నారు. మహాశివరాత్రి పర్వ దినాన్ని పురస్కరించుకొని శనివారం వేములవాడ శ్రీరాజ రాజేశ్వరస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. దర్శనానంతరం స్వామివారి కల్యాణ మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం ఇవ్వగా ఆలయ ఈవో కృష్ణప్రసాద్ స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం మీడియాతో బండి సంజయ్ మాట్లాడుతూ కేసీఆర్ రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పి ఐదేళ్లు గడిచింది అన్నారు. కానీ ఇప్పటి వరకు ఒక రూపాయి కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. ఆలయంలో భక్తులకు కనీస సౌకర్యం కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కవిత లిక్కర్ స్కాంపై కేసీఆర్ నోరు విప్పాలన్నారు. స్వాముల నుండి కేసీఆర్ కుటుంబం తప్పించుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, బిజెపి నాయకులు గోపు బాలరాజు, పట్టణ అధ్యక్షులు సంతోష్‌బాబు, రూరల్ మండల పరిషత్ అధ్యక్షులు బండ మల్లేశం, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

### శివాలయంలో భక్తుల సందడి

ధర్మపురి, ప్రభాతవార్త :



ధర్మపురి క్షేత్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ధర్మపురి రామలింగేశ్వరస్వామి ఆలయం, అక్కపెల్లి రాజరాజేశ్వరస్వామి ఆలయం, నేరెళ్ల గ్రామంలో గల సాంబశివుని ఆలయంతో పాటు పలు గ్రామాల్లోని శివాలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించగా, వేలాది మంది భక్తులు శివాలయాలను దర్శించుకొని పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి వచ్చిన భక్తులు ఉదయం వేళలో పవిత్ర గోదావరి స్నానాలు ఆచరించి రామలింగేశ్వరస్వామి ఆలయంతో పాటు శ్రీఅక్కపెల్లి రాజరాజేశ్వరస్వామి వారి ఆలయాన్ని దర్శించుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో రావడంతో శివాలయాల్లో ఉదయం నుండి సాయంత్రం వరకు భక్తుల సందడి కనిపించింది. క్యూలైన్ల ద్వారా భక్తులు దర్శనం చేసుకుని పూజలు నిర్వహించారు. అలాగే రాత్రివేళల్లో రామలింగేశ్వర ఆలయ ఆవరణలో మహాలింగార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం శివకళ్యాణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాత్రివరకు శివాలయాల్లో భక్తుల సందడి కనిపించింది. స్థానిక వర్తక, వైశ్య సంఘం ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యం కోసం స్థానిక నంది విగ్రహం నుండి అక్కపల్లి రాజరాజేశ్వరస్వామి ఆలయం వెళ్లే భక్తులకు ఉచిత వాహన సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు.

## మండల కేంద్రంలో కోతుల బెడద

నేరడిగొండ, ప్రభాతవార్త:

మండల కేంద్రం లోని కోతుల బెడద ప్రజలకు ప్రమాదానికి గురి చేసే విధంగా ఉంది. ప్రజలపై దాడి చేస్తున్నాయి. ఇండ్లలో చొరబడి తిను బండా రాలను ఎత్తు కెళు_్తన్నాయి. ఇండ్లలో చొరబడడానికి వెళ్లినప్పుడు వాటిని తరమడానికి ప్రయత్నిస్తే మీద పడి కరిచే విధంగా ప్రవరిస్తున్నాయి.గతంలో ఇదే విధంగా కోతుల బెడద ఉన్నప్పుడు స్థానిక సర్పంచ్ చొరవ తీసుకొని కోతులను పట్టించారు. కానీ మరో మారు కోతులు ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నాయి. ప్రజలు ఇబ్బందులకు గురవుతున్న అధికారులు కానీ, ప్రజాప్రతినిధులు కోతుల బెడద నుంచి విముక్తి కల్పించాలని కోరారు.

# 700 ఏండ్లపై చరిత్ర కలిగిన పురాతన ఆలయం

### శివనామ స్మరణంతో మారుమ్రోగిన శివాలయం కన్నుల పండుగగా శివపార్వతుల కళ్యాణం

రామగిరి,ఫిబ్రవరి18,ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని కల్వచర్లలోని 700 సంవత్సరాలపై చరిత్ర కలిగిన పురాతనమైన శ్రీఉమా మహేశ్వర ఆలయం, శివాలయంలో ప్రజల, శివభక్తుల, శివనామ స్మరణంతో ఆలయం మారుమ్రోగింది. వివరాల్లోకి వెళ్ళితే శనివారం మహాశివరాత్రిని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం లోని కల్వచర్ల గ్రామంలోని కాకతీయ రాజు ప్రతాపరుద్రుని కాలం నుంచి విరా జిల్లుతున్న శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయలో ప్రతి ఏటలాగే ఈఏడు మహాశివారత్రిని పురస్కరించకొని శివపార్వతుల కళ్యాణంను కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ శివపార్వతుల కళ్యాణమహోత్సవంలో భాగంగా శుక్రవారం సాయంత్రం నుంచి సన్నాయిమేళం చప్పుల్లతో గ్రామా ప్రజలు భక్తులు కోలాట బృందాలతో శివరామకృష్ణ భక్త భజన మండలి పురప్రముఖులు ఆలయ కమీటి సభ్యులతో పల్లకిలో విగ్రహలను మోస్తూ స్వామివారి జోడు సేవ, ఎదుర్కోలు కార్యక్రమంను శివనామ స్మరణంతో ప్రజా భక్తులు, నిర్వహుకులు ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం ఐదు గంటల నుంచి పెద్ద ఎత్తున పాల్గోన్న భక్తులు శివ నామస్మరణంతో మధ్యాహ్నం వరకు గర్భగుడిలో స్వామి వారికి అభిషేకం, పూజాల్లో పాల్గోని విఘ్నేశ్వరుడు, నాగదేవతల దర్శనంతో పాటు గర్భగుడిలోని శివలింగానికి పంచామృతాలతో అభిషేకించి, విభూది పూసి, పూలు, పండ్లు సమర్పించుకుని మొక్కులను చెల్లించుకున్నారు. అనతరం ఆలయ అవరణలోని నవ గ్రహాల విగ్రహాలను దర్శించుకున్నారు. ప్రతివత్సరం వేడుకల్లో భాగంగా గుండా తులసీరాములు ఇంటి నుంచి గ్రామలోని ప్రముఖుల తలంబ్రాలను, విశ్వబ్రాహ్మణుల ఇంటి నుంచి మంగళసూత్రం సొన్నాయి మేళం భాజా భజంత్రీల చప్పుల్లతో తీసుకువచ్చారు. ఆలయ ఆవరణలోని కళ్యాణ మండపంలో పురోహితుల వేదమంత్రాల మధ్య శివపార్వతుల కళ్యాణమహోత్సవంను కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. అదే విధంగా ఈ కళ్యాణమహోత్సవంలో పాల్గోన్న రామగిరి ఎస్సై కటికే రవిప్రసాద్ దంపతులను, అదే విధంగా ఏఎల్‌పి జీయం కొప్పుల వెంకటేశ్వర్లును సర్పంచ్ శాలువాలతో సన్మానించారు. ఈ మహోత్సవంలో పాల్గోన్న ప్రజలకు, భక్తులకు తీర్థప్రసాదాలను ఆలయ కమీటి నిర్వహుకులు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ కొలిపాక సత్తయ్య, గ్రామా సర్పంచ్ గంట పద్మ, మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డి, ఉపసర్పంచ్ వేము కనకయ్య, మాజీ సర్పంచ్ రేండ్ల అశోక్, మాజీ ఎంపిటిసి కొలిపాక లక్ష్మి, బూరుగు రాజుగౌడ్, బొల్లంపల్లి మల్లయ్య, మోహన్, చెల్పూరి ఓదేలు,రేండ్ల వెంకటస్వామి, కొంతం బాపు, పొట్టాల అంజిరాజు, ఒడితెల శ్రీనివాస్,ే ండ్ల వెంకటనారాయణ, ఐదులాపురం అనీల్ చారి,గంట మధుసూధన్ రెడ్డి, కాట కిరణ్ గౌడ్, దోనేటి లక్ష్మినారాయణ, చిందం అనీల్, జాపతి శేఖర్, పడాల ప్రసాద్, బూస కనుకయ్య, రేండ్ల శ్రీనివాస్, మైదం శ్రావణ్, ఉయ్యాల రాజశేఖర్, రాంపెల్లి శ్రీకాంత్, గోలి సామంత్, రాంపెల్లి శ్రావణ్, వకులభరణం శ్రీనివాస్‌చార్యులు, శేషం సురేష్, చంద్ర భర్గవ్, శేషం సతీష్‌శర్మ. కోలేటి రమేష్, తదితరులు భక్తులు అధిక సంఖ్యాలో పాల్గోన్ని వేడుకలను తిలకించి దర్శించుకున్నారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పెద్దపల్లి ఎమ్మెల్యే

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని శివాలయంలో మహాశివునికి శనివారం పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించు కున్నారు. స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. దర్శనం అనంతరం ఆలయ కమిటీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిని ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో ఇల్లెం దుల క్రిష్ణమూర్తి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శివ, వీరబ్రహ్మేంద్ర స్వామివార్ల కల్యాణ మహోత్సవాలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్క రించుకొని యైటింక్లయిన్ కాలనీలో శివ, వీరబ్రహ్మేంద్ర స్వామివార్ల కల్యాణ మహోత్సవాలు కన్నుల పండుగగా జరిగాయి. శనివారం శ్రీ విశ్వ కర్మ శివాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గోవిందమాంబ సమేతమద్విరాట్ పోతులూరి వీబ్రహ్మేంద్ర స్వామి, శివ కల్యాణ మహోత్సవాలు ఘనంగా చేపట్టారు. మహాశివరాత్రిని పురస్కరించుకొని ఉదయం నుంచే ప్రత్యేక పూజలను నిర్వహించారు. వేద పండితులు, ఆచార్యులు మారుపాక శ్రీనివాసచార్యులు ఆధ్వర్యంలో పుణా హ్యవచనం, గణపతి పూజ నవగ్రహ పూజ, మూల విరాట్‌లకు అభిషేకం, రక్షధారణ అఖండ ప్రతిష్ట ఉత్సవ మూర్తులకు విశేష పూజలు, బ్రహ్మ కలష పూజ, అంకురార్పణ, అగ్ని ప్రతిష్ట హోమం ఘనంగా చేపట్టారు. మొదట విశ్వకర్మ పథకం ఆవిష్కరణ సంఘం కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో జరిగింది. మధ్యాహ్నం శ్రీ శివ కల్యాణం, వీరబ్రహ్మేంద్ర స్వాముల కల్యాణ మహోత్సవం వేద పండితులు ఆలయం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో శివాలయ అధ్యక్షులు నాగమల్యాల రాజమౌళి ఆచార్యులు, ప్రధాన కార్యదర్శి బొజ్జ వెంకటస్వామి ఆచార్యులు, కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే

పెద్దపల్లి, ప్రభాతవార్త.



మహాశివరాత్రిని పుర్కరించుకొని పెద్దపల్లి పట్టణంలోని శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో, పెద్దకల్వల గ్రామంలోని రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణా రావు పాల్గొని స్వామివార్లను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు భూతగడ్డ సంపత్, తాండూరి శ్రీమాన్, బొడ్డుపల్లి శ్రీనివాస్, కారెంగుల రమేష్, కొమ్మ శ్రీనివాస్, దుగ్యాల సంతోష్ రావు, అర్కుటి సంతోష్, దేవరకొండ రాజు, చెవుల తిరుపతి, బొంకూరి నర్సయ్య, డాక్టర్ రమేష్, సంతోష్ తదితరులున్నారు.

## రాష్ట్రస్థాయి చదరంగం పోటీల్లో ఎలిగేడు విద్యార్థి ప్రతిభ

ఎలిగేడు,ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖరరావు జన్మదిన పురస్కరించుకొని హైదరాబాద్‌లోని లాల్ బహుదూర్ స్టేడియం హాల్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి బాలికల చదరంగం పోటీల్లో ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన తాటిపెల్లి వినీల,పెద్దపల్లి జిల్లా నుండి ఆడి ప్రతిభ కనబరిచారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఆంజనేయగౌడ్ చేతులమీదుగా మోడల్‌తో పాటు నగదు బహుమతి సర్టిఫికెట్‌ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చదరంగం అసోసియేషన్ అధ్యక్షులు కేస్ ప్రసాద్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.



# ఘనంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

**-రాజుపేట శ్రీకొండలింగేశ్వర స్వామి ఆలయంలో మహోత్సవాన్ని వీక్షించి తరించిన భక్తజనం**



మంగపేటరూరల్, ప్రభాతవార్త :
మంగపేట మండలం రాజుపేట గ్రామంలో స్వయంభు శ్రీకొండ లింగేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రిని పురస్కరించుకుని శివపార్వతుల కళ్యాణ మహోత్స వాన్ని అంగరంగవైభవంగా నిర్వహించారు. ఇక్కడ శివలింగం స్వయంభుగా వెలవడం గ్రామస్తులు తమ అదృష్టంగా భావిస్తారు. ఈ శివలింగం కాకతీయుల కాలంనాటి శివలింగంగా గ్రామస్తులు గుర్తిం చారు. ఇట్టి మహోన్నతమైన స్వయంభు శివలింగాన్ని దర్శిం చుకుని స్వామి వారి ఆశీస్సులు పొందడానికి భక్తజనం తండోప తండాలుగా వస్తున్నారు. మహాశివరాత్రి సందర్భంగా గ్రామ స్తుల సహాయ సహకారాలతో శివపార్వతుల కళ్యాణ మహోత్స వాన్ని ఆలయ కమిటీ అధ్యక్షులు యర్రం నరేష్‌రెడ్డి, ఉపాధ్యక్షులు బొనుగు హనుమంతరావు, ఆలయ కమిటీ సభ్యులు సహాయ సహకా రాలతో శివపార్వతుల కళ్యాణ మహోత్స వాన్ని ఘనంగా నిర్వ హించారు. ఈ కళ్యాణ మహోత్స వాన్ని వీక్షించడానికి రాజుపేట గ్రామ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వందల సంఖ్యలో పాల్గొని కళ్యాణ మహోత్స వాన్ని వీక్షించారు.

# శివానామ స్మరణతో మారుమ్రోగిన అజంజాహీ మైదానం

**●శివపార్వతుల కళ్యాణం, రుద్రయాగం, శివలంగోద్భావ అభిషేకాలు ●భక్తి పారవశ్యంతో భక్తులు, విభిన్న సాంస్కృతిక కార్యక్రమాలు ●హాజరైన తూర్పు ఎమ్మెల్యే నరేందర్ దంపతులు, ప్రజాప్రతినిధులు**




ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:
మహాశివరాత్రి పర్వదినం సంద ర్భంగా శనివారం వరంగల్ తూర్పులోని అజంజాహి మిల్స్ మైదానంలో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణంలో భాగంగా శనివారం సాయంత్రం ఎమ్మెల్యే నరేందర్ వాణి దంపతులు అతి రుద్ర యాగలో పాల్గొని అనంతరం వారికి స్వామివారికి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలతో పార్వతి పరమేశ్వరుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. భక్తుల కోలాహలం శివనామస్మరణ, భక్తి పాటలు, చిన్నారుల నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో మైదారం దద ్దరిల్లింది. మహాశివరాత్రి సందర్భంగా అత్యంత కళాత్మకంగా భక్తి శ్రద్దలతో ఏర్పాటు చేసిన శివలింగం భక్తుల ందరినీ ఆకర్షించింది. అంతేకాకుండా ఎమ్మెల్యే దంపతులు భక్తులతో కలిసి శివ లింగోదర్భవ సమయాన పంచామృతాలతో ప్రత్యేక అభిషేకాలను నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించి సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న వారికి ఎమ్మెల్యే దంపతులు స్వయంగా మెమొంటోలు బహూకరించి, వారి ని గనంగా సత్కరించారు. ఈ కార్య క్రమంలో కార్పొరేటర్లు దిడ్డి భాగ్య లక్ష్మి కుమారస్వామి, గందె కల్పన, నవీన్, ముష్కమల్ల అరుణ సుధా కర్, చింతాకుల అనిల్, కావటి కవిత, సురేష్, జోషి, ఆకుతోట తేజసవ్విని, శిరీష్, బాలిన సురేషన, భోగి సువర్ణ సురేష్, రాష్ట్ర నాయ కులు నీలం రాజ్‌కిషోర్, చింతాకుల సునీల్, గోరంట్ల మనోహర్, దుబ్బ శ్రీనివాస్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, భక్తులు అధిక

# సిద్దార్థలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు

చెన్నారావుపేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త
మండలంలోని సిద్దార్థ గురుకుల హైస్కూల్‌లో శనివారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు ఉపాధ్యాయులుగా ఉండి తరగతి గదుల్లో పాఠాలు బోధించిన తీరు ఎంతో ఆకట్టుకుంది. నిత్యం ఉపా ధ్యాయులు ఎలా తమ బాధ్యతలను నెరవేరుస్తున్నారో విద్యార్థులు స్వ యంగా తెలుసుకున్నారు. ఉదయం నుండే సాయంత్రం వరకు స్వయం పరిపాలన వేడుకలు వైభవంగా



కొనసాగాయి. చైర్మన్‌గా రుత్విక, ప్రిన్సిపల్‌గా వర్షిత, వెంకన్న, డీఈ వోగా నితిన్‌కుమార్, ఎంఇవోగా అజయ్, ఎంపిడివోగా అంజలి, మణిప్రియ, శ్రీనివాస్‌లు వ్యవహరి ంచారు.

**అలరించిన సంస్కృతిక కార్యక్రమాలు...**

కాగా ఈ వేడుకలను పురస్క రించుకొని గురుకులంలో విద్యార్థు లచే చేపట్టిన సాంస్కృతిక నృత్యపోటీలు ఆకట్టుకున్నాయి. కాగా ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న చెన్నారావుపేట ఎస్ఐ మహేందర్ చేతుల మీదుగా ప్రతిభ చూపిన విద్యార్థులకు బహు మతులు అందించారు. ఈ కార్య క్రమంలో విద్యాసంస్థల చైర్మన్ కందిగోపాల్‌రెడ్డి, హెచ్ఎం అండెం కర్ణాకర్‌రెడ్డి, జక్కుల జగదీశ్వర్, కావరబోయిన రమేష్, మేడి రమేష్, కొండపర్తి కృష్ణమోహన్, వల్ల వేణు, ప్రదీప్, వెంకటేశ్వర్లు, వీరాచారి, గణేష్, భద్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నగర ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు

**కుసుమ సతీష్ బాబు**



వరంగల్ ప్రభాతవార్త ఫిభ్రవరి 18:
గ్రేటర్ వరంగల్ మహానగర ప్రజలకు మహాశిరాత్రి సంధర్భంగా వరంగల్ తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ మహాదేవుని ఆశిస్సులతో ప్రజలందరూ సు:ఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వచ్చే సంత్సరం వరకు తెలంగాణలో సుస్థిర పాలన అందించే బిజెపి అధికారింలోకి రావాలని ఆకాంక్షించారు. రాష్ట్రాన్ని పట్టి పీడిస్తున్న కుటుంబ పాలన పోయి స్వేచ్ఛా స్వాతంత్ర్యం కలిగిచ్చే నరేంద్ర మోడీ పాలన రావాలని రాష్ట్ర ప్రజలు ఆ కాలేశ్వరున్ని ప్రార్థించాలని విజ్ఞప్తి చేశారు.

## అంబరాన్ని అంటిన శివనామస్మారణ

**-భక్తి శ్రద్దలతో శివరాత్రి జాగారాలు**



నల్లబెల్లి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త
హర హర మహాదేవ శంభో శంకర పహిమాం పాహిమాం అంటూ భక్తులు శివనామస్మ రణతో శివరాత్రి సంబరాలు మండలంలోని అన్ని గ్రామాలలో అంబరాన్ని అంటాయి. మండలంలోని గుండ్లపహాడ్ గ్రామంలో ఉన్న కాకతీ యులనాటి పురాతన రాజరాజేశ్వరస్వామి దేవాలయంలో శనివారం శనిత్రయోదశి పర్వదినంతో పాటు శివరాత్రి పర్వదినం కావడంతో భక్తులు పోటెత్తి పార్వతీ సమేతా పరమేశ్వరున్ని దర్శించుకొని అభిషేకాలు నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీసీతారాచంద్రస్వామి ఆలయంలో వేకువజాము నుండి శనిత్రయోదశి పూజలు, రాత్రివేళ శివలింగానికి సకల అభిషేకాలు నిర్వహించి బిల్వదళ పూజ తదితర పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను పూజారులు డొలిగినిమటం రాజకోటయ్యస్వామి, కొండ లక్ష్మణస్వామి, కొండా భాస్కరస్వామి, కొండా కృష్ణస్వామిలు నిర్వహించి స్వామివారిని ఉద్వాసన చేసి ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో భక్తులందరు అధిక సంఖ్యలో పాల్గొనగా శివరాత్రి పండుగ వేడుకలు అంబరాన్ని అంటే విధంగా జరిగాయి.

## సెంట్రల్‌లైటింగ్‌ను ఏర్పాటు చేసిన టిపిసిసి సభ్యులు



నెక్కొండ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త
మండలంలోని సెంట్రల్‌లైటింగ్‌ను సొంటిరెడ్డి ప్రతాప్‌రెడ్డి జ్ఞాపకార్థం టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి 80వేల రూపాయలతో ఏర్పాటు ఏర్పాటు చేశారు. అంతకు ముందు రామలింగేశ్వర ఆలయంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి రాచకొండ రగు, మాజీ ఉపసర్పంచ్ కుసుమ చెన్నకేశవులు, యూత్ కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు రావుల మహిపాల్‌రెడ్డి, సింగం ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లి సుబ్బారెడ్డి, కొమ్మారెడ్డి, సుధాకర్‌రెడ్డి, మూసిన శ్రీనివాస్, ఈదునూరి సాయికృష్ణ, ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు జన్మదిన వేడుకలు

రాయపర్తి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త
రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి అండ్ ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సతీమణి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు జన్మదిన వేడుకలను శనివారం మండల కేంద్రంలోని బస్టాండు ఆవరనంలో బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, మండల రైతుబంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, పిఏసిఎస్ చైర్మన్ కుందూరు రామ్‌చంద్రారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు నర్సింహాచార్యులు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మదు, జిల్లా పార్టీ నాయకులు



వనజ రాణి, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎండి నయీమ్, గబ్బెట బాబు, రాయపర్తి సర్పంచ్ గారే నర్సయ్య, ఎంపిటిసిల ఫోరమ్ మండల అధ్యక్షుడు ఐత రామ్‌చందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి ఉస్మాన్, బీసీ సెల్ అధ్యక్షుడు చెవ్వ కాశినాథం, మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్‌రెడ్డి, ఐనవోలు డైరెక్టర్ చిన్నాల ఉప్పలయ్య, సర్పంచ్ నాలమాష సారయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్, ఉపసర్పంచ్ కొమ్ము రాజు, యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, ఎండీ అజ్జర్, పార్టీ ముఖ్య నాయకులు ఉబ్బని సింహాద్రి, ఉపేందర్, మధు, తదితరులు పాల్గొన్నారు.

# చర్చనీయాంశంగా బొమ్మగాని తిరుపతి రోడ్డు ప్రమాదం

**- ఆర్ఎఫ్‌సిఎల్ జాబ్స్ మాఫియా నేపథ్యంలో సెటైర్లు వేస్తున్న వైనం**

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం నియోజక వర్గంలోని పాలకుర్తి మండలానికి చెందిన కుక్కలగుడూర్ గ్రామానికి చెందిన బొమ్మగాని తిరుపతి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వార్త చర్చనీయాంశంగా మారింది. మృతుడు బొమ్మగాని తిరుపతి ఈ పారిశ్రామిక ప్రాంతంలోని రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్) ఉద్యోగాల భారీ కుంభ కోణంలో ఉన్న దళారులలో తాను కూడా ఒక సభ్యుడు కావడం ఇక్కడ చర్చనీయాంశంగా తయారైంది. బొమ్మగాని తిరుపతి పాలకుర్తి మండలానికి చెందిన టిఆర్ఎస్-బిఆర్ఎస్ పార్టీ తరుపున ముఖ్య నాయకుడు ఇంతకు ముందు పాలకుర్తి మండలానికి టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా వ్యవహరించారు. ఒక టిఆర్ఎస్ నాయకునిగా ఆర్ఎఫ్‌సిఎల్‌లో ఉద్యోగాల కోసం జరిగిన కుంభ కోణంలో తిరుపతి కూడా కొంత మంది దగ్గర డబ్బులు వసూలు చేసి ఆర్ఎఫ్‌సిఎల్ సబ్ కాంట్రాక్టర్లు అయిన గోపగాని మోహన్ గౌడ్, గుండు రాజులకు డబ్బులు తీసుకొని ఇప్పించారు. ఈ నేపథ్యంలో ముంజ హరీష్ అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్నారు. ఆ సందర్భంలో డబ్బులు వసూలు చేసి ఉద్యోగం ఆశ చూపించి



యువకులను మోసం చేసిన జాబితాలోని నలుగురిలో మృతుడు తిరుపతి కూడా కరీంనగర్ జైలుకు వెళ్లారు. ఈ విషయంలో అనేక రకాలుగా చర్చలు జరిగాయి. అయితే తిరుపతి గౌడ్ అంత్యక్రియలు శనివారం గోదావరిఖని రమేష్ నగర్‌లోని ఆయన స్వగృహం నుంచి నిర్వహించారు. మృతుడు బొమ్మగాని తిరుపతికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇది ఇలా ఉండగా తిరుపతికి ప్రమాదం జరిగిన సమయంలో గుండె పోటు వచ్చినట్లు, ఆ కారణంగానే మృతి చెంది ఉంటాడని పోస్టు మార్టం నిర్వహించిన డాక్టర్లు ప్రాథమిక సమాచారం ఇచ్చినట్లు తెలిసింది.




## ప్రముఖ కాంట్రాక్టర్‌కు ఘన సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త.



శివ భక్తుడు, ప్రముఖ కాంట్రాక్టర్ అంబటి సంతోష్ రావును జనగామలోని శ్రీ త్రిలింగ రాజరాజేశ్వర స్వామి దేవాల యం కమిటీ ఆధ్వ ర్యంలో శనివారం ఘనంగా సన్మా నించారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆయనను ఆలయ కమిటీ సభ్యులు శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. కమిటీ సభ్యులు, కార్పొరేటర్లు దాతు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, జనగామ కార్పొరేటర్ కవిత సరోజినితోపాటు మారం వెంకటేశ ర్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ

గోదావరిఖని, ప్రభాతవార్త.



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గోదావరిఖని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక కోదండ రామాలయం ఆవరణలోని శివాలయంలో భక్తులకు శనివారం పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ముఖ్య అతిథిగా హాజరై భక్తులకు పండ్లు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో శంకర్, ప్రధాన అర్చకులు మధుసూదన చారి, శివాలయం అర్చకులు చంద్రశే ఖర్ శర్మ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మెనేజర్ ఫణి కుమార్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కో ఆర్డినేటర్ అల్లెంకి లచ్చయ్య, రీజనల్ సెక్రటరీ బొల్లం అనిల్ కుమార్, వాసవి క్లబ్ అధ్యక్షులు అనంతుల రాజశేఖర్, క్రిష్ణమూర్తి, గందె శ్రీ వీరేశం, గుండా శ్రీనివాస్ తదితరులున్నారు.

## ఓదేడు బస్టాండ్ ఆవరణలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని వినతి

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఓడేడు గ్రామంలోని బస్టాండ్ ఆవరణలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం గ్రామ సర్పంచ్ సిరికొండ బక్కారావుకు, ఎంపిటిసి పోతిపెద్ది కిషన్ రెడ్డికి గ్రామ అంబేద్కర్ యూత్ సభ్యులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, పేద బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహం ఓడేడు గ్రామంలో లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి అంబేద్కర్ విగ్రహానికి స్థలం కేటాయించి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఆ వినతిలో కోరారు. కార్యక్రమంలో రత్నం రమేష్, చంటి, రాకేష్, సంపత్, ప్రశాంత్, సాగర్, రాజు, చంద్, అభి, సిద్ధు, చింటూ తదితరులున్నారు.

## ముత్తారంలో మహాశివరాత్రి శోభ

**- ఆలయాలకు పోటెత్తిన భక్తులు - శివన్నామ స్మరణతో మారుమోగిన ఆలయాలు**

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం మహాశివరాత్రి శోభ కన్నుల పండుగగా జరిగింది. శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆలయాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో భక్తుల దర్శనాలతో శివన్నామ స్మరణతో శైవ క్షేత్రాలు మారుమోగాయి. ముత్తారం మండలంలోని బహుగుళ్ల ఆలయాల్లో, ఖమ్మంపల్లి పంచాయతీ పరిధిలోని సందరెల్లి ఆలయంలో, ఓడేడు మల్లికార్జున స్వామి ఆలయంలో, ముత్తారంలో భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. మహాశివరాత్రి ప్రతీ సంవత్సరం నాగబహుళ చతుర్దశి నాడు దేశ వ్యాప్తంగా మహాశివరాత్రిని ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకుంటారు. మహాశివరాత్రి పర్వదినం అంటే శివునికి ఆయన భక్తులకు అత్యంత ఇష్టమైన రోజు కాబట్టి శివున్ని పూజిస్తారు. అలాగే ఉపవాసం, జాగరం చేస్తారు. అందుకే మహాశివరాత్రి రోజున శైవ క్షేత్రాలన్ని శివన్నామ స్మరణతో మారుమోగుతాయి.

## వికెపిని సందర్శించిన రామగుండం రీజియన్ జిఎం సేఫ్టీ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని వకీలుపల్లి గనిని రామగుండం రీజియన్ జిఎం సేఫ్టీ ఎస్.సాంబయ్య శనివారం సంద ర్శించారు. గనిలోకి దిగి 3వ సీమ్ టాప్ సెక్షన్, సౌత్ డిస్ట్రిక్ట్‌లో జరుగుతున్న స్టౌవింగ్ పనులను తనిఖీ చేశారు. సేఫ్ ఆపరేటింగ్ ప్రొడ్యూస్ అండ్ సేఫ్టీ మెనేజ్‌మెంట్ ప్లాన్ ద్వారా పని చేయాలని అధికారులకు సూచించారు. అలాగే గనిలో ప్రమాదాలు జరగకుండా బొగ్గు ఉత్పత్తిని చేయాలని సూచించారు. కార్యక్రమంలో పిఓ కె. శ్రీనివాస్ రెడ్డి, కాలరీ మెనేజర్ పి.రవి కిరణ్, సర్వే ఆఫీసర్ డాక్టర్ రహమత్ అలీ తదితరులున్నారు.

## ఘనంగా మహాశివరాత్రి పర్వదిన వేడుకలు

**- భక్తులతో కిక్కిరిసిన గోదావరి తీరం పూజలతో మారుమోగిన ఆలయాలు**

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో మహాశివరాత్రి పర్వదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. వేల సంఖ్యలో భక్తులు గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరించారు. దీంతో గోదావరి నది తీరం భక్తులతో కిక్కిరిసింది. ఉదయం నుంచి రాత్రి వరకు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి నుంచి మరుసటి రోజు ఆదివారం ఉదయం వరకు భజన కార్యక్రమాలు కొనసాగాయి. దీంతో ఆలయాలన్ని మారుమోగాయి. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ జనగామలోని శ్రీ త్రిలింగ రాజరాజేశ్వర స్వామి ఆలయంతోపాటు కోదండ రామాలయంలోని శివాలయంలో, మార్కండేయకాలనీలోని శివాలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మనాలీ దంపతులు జనగామ త్రిలింగ రాజరాజేశ్వరుని ఆలయంతోపాటు పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు, స్వామివారికి అభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా రామగుండం ప్రజలకు ఆయన మహాశివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా టిబిజికెఎస్ అధ్యక్షులు బి.వెంకట్రావ్, రామగుండం మేయం డాక్టర్ బంగి అనిల్ కుమార్, సింగరేణి ఆర్జీ 1 జిఎం కల్వల నారాయణ జనగామలోని శ్రీ త్రిలింగ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలను చేపట్టారు.

## ఘనంగా వీరబ్రహ్మంగారి కళ్యాణం

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణం శనివారం అత్యంత వైభవంగా జరిగింది. గ్రామాల్లో జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో కళ్యాణాన్ని అర్చకులు ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం స్వామివారి కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. కళ్యాణ వేడుకల్లో గ్రామస్తులే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్ స్వామివారి కళ్యాణ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## శివాలయంలో శివనామ స్మరణ చేసిన ఎమ్మెల్యే

వీణవంక, ప్రభాత వార్త:

మహా శివరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలోని ఉమామహేశ్వర ఆలయంలో ఎమ్మెల్యే ఈటల రాజేందర్ హాజరు కాగా ఆలయ



పూజారి మంత్రోచ్చారణల మధ్య శివ పార్వతుల కు ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట రామిడి ఆదిరెడ్డి, మాడ గౌతం రెడ్డి, మడుగూరి సమ్మిరెడ్డి, సంపత్ రావు, కామెడి వెంకట రెడ్డి, దాసర శ్రీనివాస్, ఆలయ చైర్మన్ పత్తి దేవేందర్ రెడ్డి, అబ్దుల్, అఖిల్, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎస్ఐ శేఖర్ రెడ్డి నర్సింగాపూర్ గ్రామంలోని ఉమామహేశ్వర ఆలయంలో మొక్కులు చెల్లించుకున్నారు.

ఆదిలాబాద్ వార్త

# ఈశ్వరుడి దయ అందరిపై ఉండాలి : ఎమ్మెల్యే

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



జిల్లాలో మహాశివరాత్రి పర్వదిన వేడుకలను భక్తి శ్రద్ధల నడుమ జరిపారు. జిల్లాలోని ప్రముఖ ఆలయాలు భక్తులతో కిటకిటలాడగా, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని న్యూ హౌసిర్ బోర్డు కాలనీ నుంచి స్థానిక వినాయక చౌక్ వరకు మహాకాల్ సేన ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పరమ శివుడి భారీ విగ్రహాన్ని వాహనంలోఉంచి ర్యాలీ జరిపారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జోగురామన్న హాజరై ర్యాలీని ప్రారంభించారు. ముందుగా శివలింగంతో పాటు మహాశివుడి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, కౌన్సిలర్ పవన్‌నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్, మహాకాల్ సొసైటీ అధ్యక్షులు అజయ్, నాయకులు రాజేశ్వర్, తిరుమలేష్ పాల్గొన్నారు. ఈమేరకు ఎమ్మెల్యే జోగురామన్న మాట్లాడుతూ ప్రజలకు మహాశివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన జడ్పీ చైర్మన్ దంపతులు

ఉట్నూర్, ప్రభాతవార్త:



మహాశివరాత్రి సందర్భంగా ఉట్నూర్‌లోని రామమందిర్ వద్ద ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. శివలింగానికి దంపతులు కలిసి అభిషేకం చేశారు. ఈసందర్భంగా జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడి పంటలతో విర జిల్లాలని శివుని ప్రార్థించారు. జిల్లా ప్రజలందరికీ మహాశివరాత్రి శుభా కాంక్షలు తెలియజేశారు. ఈపూజ కార్యక్రమంలో లక్కారం మాజీ సర్పంచ్ మర్సుకోల తిరుపతి, దావుల రమేశ్, ఇందల్ రాథోడ్, గోవింద్, మహారాజ్ పాల్గొన్నారు.

## జోగు ఆశన్న భోజమ్మ స్మారక క్రికెట్ పోటీలు

జైనథ్, ప్రభాతవార్త:



గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను ప్రోత్సహించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో క్రీడా మైదానాలను ఏర్పాటు చేస్తుందని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. శనివారం దీపాయిగూడ గ్రామంలో జోగు ఆశన్న, భోజమ్మ దంపతుల స్మారకార్థం జోగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను ఎమ్మెల్యే జోగురామన్న పాల్గొని ప్రారంభించారు. ఇరు జట్లను పరిచయం చేసుకొని టాస్ వేశారు. అనంతరం ఎమ్మెల్యే జోగురామన్న మాట్లాడుతూ పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాలలో కూడా క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసే ప్రయత్నంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి చోట క్రీడా మైదానాలను ఏర్పాటు చేసిందన్నారు. జైనథ్ మండలంలో మూడు కోట్ల 80లక్షల రూపాయలతో మినీ స్టేడియాన్ని మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్ , ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, జడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకట్‌రెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షుడు లింగారెడ్డి సర్పంచ్ బొల్లి గంగన్న, కృష్ణారెడ్డి, పోతారెడ్డి, ఉశోక్, స్వామి పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతం కృషి చేయాలి

తాంసి, ప్రభాతవార్త:



బీఆర్ఎస్ పార్టీ చేసిన మోసపూరిత మాటలను ప్రజలకు తెలియజేస్తూ పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త, నాయకులు కృషి చేయాలని జిల్లా ఉపాధ్యక్షులు సామ సంతోష్ రెడ్డి అన్నారు. మండలంలోని కప్పర్ల గ్రామంలో ప్రజా గోసా బీజేపీ పార్టీ శక్తి కేంద్రం స్ట్రీట్ కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ చేసిన మోస పూరిత మాటలను ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సోమ ప్రవీణ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ముక్కెర సుభాష్, సురేష్, శక్తి కేంద్ర ఇన్‌చార్జి పడాల పొచ్చన్న, అధ్యక్షులు వెంకన్న, గంగయ్య, పోలీంగ్ బూత్ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలో ఆదిలాబాద్‌కి కప్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:




విద్యుత్ సంస్థల రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు టీఎస్ టీఆర్ఏఎన్ఎస్‌సీఓ, టీఎస్ఎస్‌పీడీసీఎల్, టీఎస్ ఎస్‌పీడీఎల్‌ఏ సంస్థలకు జరిగిన రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు హైదరాబాద్ వేదికగా జరుగగా ఇందులో మొత్తం 32 జట్లు పాల్గొనడం జరిగింది. ఇందులో ఆదిలాబాద్ హేమహేమీ జట్లన్నింటిని ఓడించి ఫైనల్‌లో ఉత్కంఠ పోరులో మహబూబ్ నగర్ జిల్లాలోని ఓడించి మొదటిసారి జిల్లాకి క్రికెట్ కప్‌ను తీసుకు రావడడం పై పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ గెలుపును ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల సూపరింటెండెంట్ ఇంజనీర్స్, అధికారులు, ఉద్యోగులు, కార్మికులు జట్టును అభినందించడం జరిగింది. గెలుపొందిన టీమ్‌మెంబర్స్ కెప్టెన్‌ప్రణయ్‌కుమార్, వైస్ కెప్టెన్ సతీష్, రాము, సతీష్, నరేష్, బాలాజీ, గోపి, సురేష్, శంకర్, సాయికిరణ్, సాయిరాం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండలంలోని సావర్గాం గ్రామంలో శనివారం మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహాదేవు ఆశీస్సుల కోసం చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు తర లివచ్చారు. అంతేకాకుండా సావర్గాం గ్రామస్తులు భక్తుల కోసం భోజన ఏర్పాట్లు కూడా చేశారు. ఆదివారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో సావర్గాం సర్పంచ్ కళ్యాణి, మహేందర్ పాల్గొన్నారు.

## బస్సును ఢీకొన్న ట్రాక్టర్

### -ముగ్గురికి స్వల్ప గాయాలు

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండలంలోని బంధం క్రాసింగ్ వద్ద రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఆదిలాబాద్ నుంచి నిర్మల్ వెళ్తున్న బస్సును కేఎన్ఆర్ సంస్థ వాహనం (ట్రాక్టర్‌తో కూడిన వాటర్ ట్యాంకర్) ఢీకొంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ట్రాక్టర్ బ్రేకులు పని చేయక పోవడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాద స్థలంలో వాహనాన్ని కేఎన్ఆర్ సంస్థ సిబ్బంది సంస్థ ప్రాంగణానికి తరలించడానికి గల కారణాల వెనుక అన్న అంతరాయం ఏమిటో ప్రజలు చర్చించుకుంటున్నారు. స్థానిక కేఎన్ఆర్ సంస్థలో మరుగున పడ్డ వాహనాల ఉపయోగాన్ని ప్రజలు దూషిస్తున్నారు. అదృష్టవశాత్తు స్వల్ప గాయాలతో ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ జి.అనిల్(25), బస్సులో ప్రయాణికులు ఇందిరమ్మ(60), రమేశ్(30)లను చికిత్స నిమిత్తం నిర్మల్ ఆస్పత్రికి తరలించారు.

## 200 మంది పేదలకు వస్త్రదానం

ఆదిలాబాద్‌టౌన్, ప్రభాతవార్త:



శివరాత్రి పర్వదినం సందర్భంగా పేదలకు వస్త్ర దానం చేయడం నాకెంతో అదృష్టంగా భావిస్తున్నానని జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి అన్నారు. తలమడుగు మండలంలోని రుయ్యాడి గ్రామంలో జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి పుట్టి పెరిగిన గ్రామంలో ఏదో ఒక సాయం చేయాలని ఉద్దేశంతో శివాలయంలో గత 25 సంవత్సరాల నుంచి పేదవాళ్లకు వృద్ధాలకు వస్త్రదానం చేస్తూ పలువురికి సేవలో ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇందులో భాగంగానే మహాశివరాత్రి సందర్భంగా శివాలయంలో 200 మంది పేదలకు వస్త్రాలను పంపిణీ చేసి ఉదారతను చాటుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలా వస్త్రదానలు చేయడం నాకెంతో సంతోషంగా ఉంటుందని, ఈసేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని తెలియజేశారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు శ్రీనివాస్, అశోక్, గంగన్న పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

### -ఐటీడీఏ ఇన్‌చార్జి ప్రాజెక్టు అధికారి

ఉట్నూర్, ప్రభాతవార్త:



గురుకుల కళాశాల విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఐటీడీఏ ఇన్‌చార్జి పీఓ కె.వరుణ్ రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయంలో తన చాంబర్‌లో గురుకుల కళాశాల విద్యార్థులకు నిర్వహించిన జెఈఈ మెయిన్స్ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఆయన జేఈఈ అడ్వాన్స్ స్టడీ మెటీరియల్ అందించి శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈసందర్భంగా పీఓ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయిలో నిలవాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఆర్‌సీఓ గంగాధర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసులు, స్టార్ -50 సమన్వయకర్త మారుతి శర్మ, ప్రిన్సిపాల్ సురేష్, సునయిన, విద్యార్థులు పాల్గొన్నారు.

## తలమడుగు వైకుంఠదామంలో శివేశ్వరుడు విగ్రహ ప్రతిష్ట

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



కడ శ్వాస ఆగిపోయిన మనతో ఎవరు లేకున్నా ముల్లోకాలు ఏలే ఈశ్వరుడు మనతోనే ఉంటాడని తలమడుగు సర్పంచ్ కరుణాకరరెడ్డి అన్నారు. తలమడుగు కేంద్రంలో వైకుంఠదామంలో సర్వ లోకేశ్వరుడు పరమేశ్వర స్వామి లోకాలు ఏలే ముక్కోటి ఈశ్వరుని విగ్రహాన్ని శనివారం మహాశివరాత్రి పర్వదినాన ప్రతిష్టించడం జరిగింది. ఈకార్యక్రమంలో సర్పంచ్ కళ్లెం కరుణాకర్‌రెడ్డి, గ్రామ పెద్దలు సంజీవరెడ్డి, వీడీసీ చైర్మన్ రవీందర్, ఉప సర్పంచ్ సత్యపాల్, వార్డు మెంబర్లు ఆనంద్ గంగన్న, లింగన్న, గ్రామస్తులు శ్రీకాంత్, నవీన్‌రెడ్డి, నారాయణ రమకాంత్ నిఖిల్ కృష్ణ, వెంకన్న, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఆలయాల్లో శివనామస్మరణ

**- పలు ఆలయాల్లో భక్తుల కిటకిట**
**- కదిలి శివాలయంలో పూజలు**
**చేసిన మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :
నిర్మల్ జిల్లా కేంద్రంలో శనివారం రోజు



శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివాలయాలు, పలు ఆలయాల్లో భక్తులుగా వేలాదిగా తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. దిలావర్‌పూర్ మండలంలోని కదిలి పాప హరేశ్వర ఆలయం, కాల్వ లక్ష్మినర్సింహస్వామి ఆలయాల్లో ఏఐసిసి కార్యక్రమాల అమలు కమిటి చైర్మెన్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరివెంట డిసిసి అధ్యక్షుడు ముత్యంరెడ్డి, జడ్పిటిసి రమణరెడ్డి, దిలావర్‌పూర్ సర్పంచ్ వీరేష్‌కుమార్, మంద మల్లేష్, శ్రీకాంత్‌రెడ్డి, సుధాకర్, ప్రకాష్ తదితరులు ఉన్నారు. అలాగే నిర్మల్ పట్టణంలోని నాయుడి వాడ సమీపంలో గల శ్రీ గుట్టవీరన్న శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఆలయం గుట్టపై ఉండడంతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అలాగే రాం రావుబాగ్ కాలనీలోని అతిపురాతన శివాయలంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ ఆదుముల్ల రమాదేవి పద్మాకర్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. బుధ వార్‌పేట్‌లోని శివకోటి మందిరంలోని శివాలయంలో భక్తులు ఉదయం నుంచే బారులు తీరారు. ఆలయ కమిటి ఆధ్వర్యంలో భక్తులకు



అన్ని ఏర్పాట్లు చేశారు. కురాన్నపేట్‌లోని అతిపురాతన ఓంకారేశ్వరాలయంలో భక్తులు శివున్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కాల్వగడ్డ శివాలయంలో ఇటీవల నూతనంగా నిర్మించిన శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. బూరుగుపల్లి శివాలయంలో కూడా భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి శివున్ని దర్శించుకున్నారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా పలు శివాలయాల్లో శివపార్వతుల కళ్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. పలు ఆలయాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశారు.

## ఘనంగా శివుని పల్లకి ఊరేగింపు

సారంగాపూర్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని శివాలయంలో శివరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభంగా నిర్వహించారు. శనివారం శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయం శివనామస్మరణతో మారుమ్రోగింది. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు కావడంతో ఆలయ ప్రాంగణమంతా సందడిగా నెలకొంది. ఆలయ ప్రాంగణంలో భక్తులు ఆలయ కమిటి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. మహిళలు మంగళహారతులతో శివుని పల్లకిని ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ గురుస్వామి లింగం గౌడ్, రాజురెడ్డి, సత్యనారాయణ, ప్రభాకర్, జిట్ట భోజన్న, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## బసవేశ్వరాలయంలో ఘనంగా శివరాత్రి ఉత్సవాలు

సారంగాపూర్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా సారం గాపూర్ మండలం యాకర్ పల్లి గ్రామంలో బస వేశ్వ రాలయంలో మహా శివరాత్రి ఉత్సవాలను పుర స్కరిం చుకుని ప్రాత: కాలం 8 గంటలకు గణపతి గౌరీ పుణ్యాహవచనం, స్థాపిత దేవాపూజ, రుద్రహోమం, అనంతరం శివపార్వతి కళ్యాణోత్సవం చేపట్టడం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బసవేశ్వరుడిని దర్శించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అర్చకులు, మృత్యుంతజయ శర్మ, కృష్ణశర్మ, శ్రీనివాస్‌శర్మ, గ్రామ సర్పంచ్ రమణయాదవ్, ఉప సర్పంచ్ సాయేంధర్, దేవస్థాన చైర్మెన్ రాజేశ్వర్‌రెడ్డి, నవీన్ యాదవ్, శేఖర్ యాదవ్, శ్రీకాంత్, గోవర్ధన్, గ్రామ అభివృద్ధి కమిటి , భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శివాలయంలో ప్రజాప్రతిధుల పూజలు

ఉట్నూర్, ప్రభాతవార్త:

మండలంలోని సాలెవాడ కె గ్రామంలో ఉన్న శివశంకర హరహర మహాదేవ్ దేవా లయంలో ఉట్నూర్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. మహాశివరాత్రి పురస్కరించుకొని శనివారం మధ్యా హ్నం వారు ఆ దేవాల యాన్ని సందర్శించారు. అనంతరం ఆ దేవాలయంలో ఉన్న పరమేశ్వరుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ డి. బాలాజీ, బీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేష్ పాల్గొన్నారు.

## బ్రహ్మేశ్వరాలయంలో సీఐ ప్రత్యేక పూజలు

ముధోల్, ప్రభాతవార్త :



లోకేశ్వరం మండ లంలోని కనకా పూర్ గోదావరి నది ఒడ్డున ఉన్న పురాతనమైన బ్రహ్మేశ్వర ఆలయంలో ముధోల్ సీఐ వినోద్, లోకేశ్వరం ఎస్సై సాయి కుమార్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా శివరాత్రి పర్వ దినాన్ని పురస్కరించు కుని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారి వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటి సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, గ్రామపెద్దలు, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఆమ్ ఆద్మీపార్టీ ఆధ్వర్యంలో భక్తులకు వాటర్‌ప్యాకెట్ల పంపిణీ

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని లక్ష్మణచాంద మండలం బాబాపూర్ శివాలయాన్ని ఆమ్ ఆద్మీపార్టీ జిల్లా కో ఆర్డినేటర్ సయ్యద్ హైదర్ సందర్శించి భక్తులకు నీటి ప్యాకెట్లను లక్ష్మణచాంద ఎస్సై రాహుల్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. సయ్యద్ హైదర్ మాట్లాడుతూ భక్తుల ఉపవాస దీక్షలను దృష్టిలో ఉంచుకుని ఈ వాటర్‌ప్యాకెట్లను ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. భక్తులందరూ భక్తిశ్రద్ధలతో శివరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని, తమ తమ గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు అబ్దుల్ సాజిద్, ఎండి మోషెబై, సోఫీ వహీద్, తబ్రేజ్, సాయి, అఖిబై తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ మండలంలోని బలగల గ్రామానికి చెందిన అయిల్ల రాజేష్ గత నెలలో ఈస్‌గాంకు వెళ్లే దారిలో ప్రమాదం జరిగి కాలు విం గడంతో వైద్య ఖర్చుల నిమిత్తం మహా శివరాత్రి సందర్భంగా మాలీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లెండుగురె శ్యామ్‌రావు శనివారం రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు ఉన్నారు.

# నిర్మల్ వార్త



## జిల్లాస్థాయి చదరంగ పోటీల్లో కీర్తన, శ్రీనిఖిల ఉత్తమ ప్రతిభ



నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

ఇటీవల ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు 69వ జన్మదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రస్థాయి బాలికల చదరంగ పోటీలను జిల్లా క్రీడల యువజన శాఖ నిర్వహించింది. జిల్లాస్థాయిలో స్థానిక జూనియర్ కళాశాలలో నిర్వహించిన మొత్తం 5 రౌండ్లలో జరిగిన పోటీల్లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని ఎస్.కీర్తన ప్రథమస్థానంలో నిలువగా, వాసవి పాఠశాలకు చెందిన 4వ తరగతి విద్యార్థిని ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ ఉప్పు కృష్ణంరాజు శిరీష దంపతుల కుమార్తె ఉప్పు శ్రీనిఖ రెండవస్థానంలో నిలిచారు. విజేతలుగా నిలిచిన వీరిద్దరికి జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి ప్రశంసాపత్రాలు అందించి ఘనంగా సన్మానించారు. తదుపరి నిర్వహించబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా రాణించాలని ఇద్దరినీ కలెక్టర్ అభినందించారు. అలాగే నిర్మల్ మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ జిల్లాస్థాయిలో మొదటి, రెండవ స్థానంలో నిలిచిన విద్యార్థినిలను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల యువజన శాఖ అధికారి క్రాంతికుమార్, ఉప అధికారి వినోద్, నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ ఉప్పు కృష్ణంరాజు, పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## రోడ్డు పనులను ప్రారంభించిన జడ్పిటిసి

సారంగాపూర్, ప్రభాతవార్త :



సారంగాపూర్ మండలంలోని జామ్ గ్రామంలో జడ్పి నిధులతో రోడ్డు పనులను జడ్పిటిసి పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. సుమారు 2.50 లక్షలతో గ్రావెల్ రోడ్డు పనులను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. పంట పొలాలకు వెళ్లే రైతుల సౌకర్యార్థం రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించడంతో అన్నదాతలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కరిపె విలాస్, ఎంపిటిసి వనజ శేఖర్, మాజీ ఎంపిటిసి రాజలింగం, రైతులు పాల్గొన్నారు.

## టిజెఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షునిగా సర్ధార్ వినోద్‌కుమార్

ముధోల్, ప్రభాతవార్త :



తెలంగాణ జన సమితి టిజెఎస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షునిగా సర్ధార్ వినోద్ కుమార్‌ను తెలంగాణ జనసమితి పార్టీ రాష్ట్ర నాయకత్వం సూచన మేరకు టిజెఎస్ అధ్యక్షులు కోదండరాం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, విద్యార్థి విభాగం ఇంచార్జి ధర్మార్జున్ నియ మించారు. సర్ధార్ వినోద్ కుమార్ ఉస్మానియా యూని వర్సిటిలో వృక్షశాస్త్రం విభాగంలో పరిశోధక విద్యార్థిగా విద్య నభ్య సిస్తున్నారు. సుధీర్ఘకాలంగా విద్యార్థి నేతగా ఉన్న వినోద్‌కుమార్ తెలంగాణ ఉద్యమంతో పాటు విద్యారంగ సమస్యలపై పోరాటంలో భాగంగా పలు సార్లు అక్రమ కేసులు ఎదుర్కొని జైలు జీవితం గడిపారు. విద్యార్థి ఉద్యమకారునిగా మొదటి నుంచి కోదండరాం వెంట నడిచారు. ఈ సందర్భంగా సర్ధార్ వినోద్ కుమార్ మాట్లాడుతూతన నియామకానికి సహకరించిన పార్టీ నాయకత్వానికి, పార్టీ అధినేతకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లాలో ఘనంగా శివరాత్రి ఉత్సవాలు

**-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త




మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లాలో ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. శనివారం జిల్లాలోని జైపూర్ మండలం వేలాలలో నిర్వహిస్తున్న జాతరలో డిసిపి కేకన్ సుధీర్ రామ్‌నాథ్, జైపూర్ ఏసిపి నరేందర్, తహసిల్దార్ మోహన్ రెడ్డితో కలిసి మల్లన్న స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహా శివరాత్రి సందర్భంగా వేలాల జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. త్రాగునీరు, టెంట్లు, ఆలయంలో దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా బారికేడ్లు ఉర్పాటు చేసి వరుస పద్ధతిలో అనుమతించడం జరిగిందని, పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేయడం అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో సిబ్బందిని నియమించడంతో పాటు అత్యవసర సేవల కొరకు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వాహన రాకపోకలకు ఇబ్బంది లేకుండా పార్కింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణం, పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్య నిర్వహణ కొరకు సిబ్బందిని నియమించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం తహసిల్దార్ మోహన్ రెడ్డితో కలిసి సుందిళ్ల పార్వతి బ్యారేజ్‌ను సందర్శించారు. బ్యారేజ్ యొక్క నీటి నిల్వ సామర్థ్యం, ఇతర వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా మాట్లాడుతూ బ్యారేజ్ నిర్వహణలో ఎలాంటి అలసత్వం లేకుండా అప్రమత్తంగా ఉంటూ పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు గుత్తేదారు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా మహా శివరాత్రి ఉత్సవాలు



హాజీపూర్, ప్రభాతవార్త

హాజీపూర్ మండలంలో పలు గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొంది. ముల్కల్ల పుష్కర ఘాట్ గోదావరి పరీవాహన ప్రాంతం లోతుగా, బురదమయంగా ఉండటంతో భక్తులు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉన్నందున పుష్కర ఘాట్ మూసివేయడంతో ప్రత్యామ్నాయంగా రాపల్లి గ్రామంలో సర్పంచ్ ఆనె మల్లేష్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ పాలక వర్గం, ఎంపీపీ మందపల్లి స్వర్ణలత-శ్రీనివాస్ సహకారంతో రాపల్లి గోదావరి నది తీరాన మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు పుణ్య స్నానాలు ఆచరించేందుకు తాత్కాలిక పుష్కరఘాట్ ఏర్పాటు చేయగా గోదావరి నది తీరాన భక్తులతో కిక్కిరిసి పోయింది. రాపల్లి, నర్సింగాపూర్ గ్రామాల ప్రజలతో పాటు హాజీపూర్ మండలంలోని ఆయా గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. నదిలో పుణ్య స్నానాలు ఆచరించారు. మహిళలు దీపాలు వెలిగించి తమ కుటుంబాన్ని చల్లగా చూడాలని గంగమ్మ ఒడిలోకి దీపాలను వదిలారు. గోదావరి ఒడ్డున గంగమ్మ తల్లి, ఆంజనేయస్వామి, శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసి



ఓం హరహర శంకర, శంభో శంకర, నమ:శివాయ అంటూ శివ నామస్మరణ చేస్తూ వారి మొక్కులు చెల్లించుకున్నారు. మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సర్పంచ్ ఆనే మల్లేష్, గ్రామ పంచాయతీ పాలకవర్గం ఎంపీపీ మందపల్లి స్వర్ణలత ఆధ్వర్యంలో మూత్రశాలలు, త్రాగునీరు ఏర్పాటు చేశారు. శానిటేషన్ సిబ్బందితో, సర్పంచ్, ఎంపీపీ పర్యవేక్షణతో ఎప్పటికప్పుడు క్లీనింగ్ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఎంపీపీ మాట్లాడుతూ శివరాత్రి పర్వదినం భక్తులందరి జీవితాల్లో వెలుగు నింపాలన్నారు. ప్రతి ఒక్కరు మహాశివరాత్రి వేడుకలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. భక్తి భావంతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని

## గోదావరి తీరాన భక్తుల పుణ్య స్నానాలు

జన్నారం, ప్రభాతవార్త




హిందువులకు మహాపర్వదినం అయిన మహాశివరాత్రి రోజున భక్తులు భక్తి శ్రద్ధలతో గోదావరి తీరాన స్నానాలు ఆచరించి మహా శివున్ని పూజించారు. జన్నారం మండలంలోని అన్ని గ్రామాల భక్తులు ఉదయాన్నే గోదావరి తీరానికి చేరుకుని పుణ్య స్నానాలు ఆచరించారు. పెద్ద సంఖ్యలో భక్తులు రావడంతో గోదావరి తీరం పిల్లల కోలాహలంతో సందడిగా మారిపోయింది. చిన్న పెద్దా తేడా లేకుండా అందరూ గోదావరి స్నానం చేసి మహాదేవుని ఆశీర్వాదాలు అందుకున్నారు. అలాగే గోదావరి స్నానానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సేవా సంస్థలు, ఆర్యవైశ్య సంఘం, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో భక్తులకు పండ్లు, అల్పాహారం, త్రాగునీరు అందించారు. మహా శివరాత్రి పర్వదినం కావున భక్తుల రాకతో అన్ని దేవాలయాలు భక్తులతో కిటకిటాలాడాయి.

## గంగా భవాని శంకర్ ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**-నడిపెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ**

నస్పూర్ ప్రభాతవార్త

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలో సీతారాంపల్లి పుష్కరఘాట్‌లో మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు , రాజకుమారి దంపతులు గోదావరి నదిలో పుణ్య స్నానం ఆచరించి, గంగా భవాని శంకర్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శివరాత్రి సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సుమారు 14లక్షల డి.ఎం.ఎఫ్.టి నిధులతో పుష్కర ఘాట్, 13లక్షల నిధులతో కరెంట్ పోల్స్, లైటింగ్, రోడ్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. నడిపెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గోదావరి పుణ్య స్నానాలకు వచ్చే భక్తులకు తెరాస యువ నాయకుడు



నడిపెల్లి విజిత్ రావు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, నాయకులు వంగ తిరుపతి, దెబ్బటి రామన్న, సందేల వెంకటేష్, చెల్ల విక్రమ్, భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల వార్త

## అంతా శివమయం

**-శివనామస్మరణతో కిక్కిరిసిన ఆలయాలు**

లక్షెట్టిపేట, ప్రభాతవార్త



మహాశిరాత్రి పండుగను పురస్కరించుకుని అందులోను మాస శివరాత్రి, శనిత్రయోదశి అన్నీ కలిపి ఒకే రోజున రావడంతో మండలంలోని అన్ని దేవాలయాలు శివనామస్మరణతో మారుమోగాయి. తెల్లవారుజామున నుండి భక్తులందరు గోదావరి తీరాన పుణ్యస్నానాలు ఆచరించి గోదావరి తీరాన ఉన్న గంగమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు. లక్షెట్టిపేట గోదావరి తీరంలో మండలంలోని గ్రామల ప్రజలు భక్తి శ్రద్ధలతో స్నానమాచరించి గంగమ్మకు మొక్కుఉలు చెల్లించి, ఆలయాల్లో శిపూజలు చేశారు. గూడెం, రాయపట్నం గోదావరి తీర ప్రాంతంలో లోతు ఎక్కువగా ఉండటంతో స్నానాలకు వచ్చిన భక్తులకు ప్లాస్టిక్ వద్దు పర్యావరణం ముద్దు అని తెలుపుతూ నడిపెల్లి ట్రస్ట్ చైర్మన్‌నడిపెల్లి విజిత్ రావు స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి చేతిసంచులను పంపిణీ చేశారు. లక్షెట్టిపేట అవోపా ఆధ్వర్యంలో భక్తులకు అరటిపండ్లు, వాటర్ ప్యాకెట్లు అందజేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు, ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఎస్ఐ లక్ష్మణ్ ఆధ్వరనయంలో పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేశారు.

## 20న రెడ్ క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ కాంపు

జన్నారం, ప్రభాతవార్త



జన్నారం మండల కేంద్రంలోని బాలుర ప్రభుత్వ పాఠశాలలో రెడ్ క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ కాంపు నిర్వహించడం జరుగుతుందని జన్నారం తహసిల్దార్ ఇట్యాల కిషన్ తెలిపారు. తలసేమియా వ్యాధి గ్రస్తుల కోసం ఈ బ్లడ్ డొనేషన్ కాంపు నిర్వహిస్తున్నామని, వీలైనంత వరకు బ్లడ్ డొనేషన్ చేయాలనుకునే వాళ్ళు ఎక్కువ మంది బ్లడ్ డొనేషన్ కాంపుకు వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మీరు రక్తదానం చేస్తే ఎంతో మంది తలసేమియా వ్యాధి గ్రస్తులకు మీ వంతుగా సహాయం చేసిన వారు అవుతారని అనానద్రు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వస్తున్నట్లు తెలిపారు. రక్త దాతలు ఎక్కువ మంది హాజరు కావాలని కోరారు.

## భక్తులకు అల్పాహారం పంపిణీ

నస్పూర్, ప్రభాతవార్త



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలో సీతారాంపల్లి గోదావరి తీరానికి పుణ్య స్నానాలకు వచ్చిన భక్తులకు కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ సభ్యులు కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు, డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ మున్సి పల్ ఫ్లోర్ లీడర్ సురిమిల్ల వేణు, కౌన్సిలర్లు శ్రీపతి సుమతి, బొద్దున సంధ్యారాణి, గెల్లు రజిత, జిల్లా జనరల్ సెక్రటరీ భూపతి శ్రీనివాస్, నాయకులు ధారవేణి తిరుపతి, ఒడ్నాల రాజన్న, తాళ్ల సంపత్ రెడ్డి, రంగు అజయ్ గౌడ్, జాడి మని, నరిగే నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జనసంద్రమైన ఈస్గాం శివ మల్లన్న ఆలయం

- భారీగా తరలి వచ్చిన భక్తులు
- శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే కోనేరు కోనప్ప రమాదేవి దంపతులు
- వైభవంగా శివపార్వతుల కళ్యాణం

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :





కాగజ్‌నగర్ మండలంలోని ఈస్గాం శివ మల్లన్నస్వామి ఆలయంలో మహాశివరాత్రిని పురస్కరించుకుని మూడు రోజుల పాటు జరిగే జాతర మహోత్సవ కార్యమంలో భాగంగా శనివారం ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కోనేరు రమాదేవి దంపతులు స్వామికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఎమ్మెల్యే దంపతులను ఆలయ కమిటి ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. వేద పండితులు ముద్దు నరహరి శర్మ, ఆలయ అర్చకులు సంతోష్ శర్మలు ఎమ్మెల్యే దంపతులచే పూజలు చేయించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షుడు రాజేశ్వర్‌రావు, వేద పండితులు ఎమ్మెల్యే దంపతులకు ఆశీర్వచనం అందించారు. జాతర సందర్భంగా వేలాదిగా భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణం జనసంద్రంగా మారింది. ఉదయం నుండే భారీగా తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.జాతరకు వచ్చిన భక్తులకు ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో అన్నదానం, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ రాచకొండ గిరీష్,జిల్లా అడిషనల్ ఎస్పి అచ్చేశ్వర్‌రావు, డీఎస్పి కరుణాకర్,ఈస్గాం సర్పంచ్ మల్లేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా వివిధ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ, పండ్లు, మంచినీరు, పండ్లు, ప్రసాదాలు, పానియాలు పంపిణీ చేశారు. సాయంత్రం రథోత్సవం కార్యక్రమంలో పాటు శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. కళ్యాణ మహోత్స కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కోనేరు కోనప్ప రమాదేవి దంపతులకు ఆలయ కమిటి ఆధ్వర్యంలో భాజా భజంత్రీలతో స్వాగతం పలికారు. అనంతరం వేద పండితులు నరహరి శర్మ శివపార్వతుల కళ్యాణ మంత్రోశ్చరణ మధ్య ఎమ్మెల్యే దంపతులు శివపార్వతు కళ్యాణం జరిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేరు కోనప్ప మాట్లాడుతూ ఈస్గాం శివ మల్లన్న స్వామి ఆలయానికి గొప్ప చరిత్ర ఉందని, సంవత్సరంలో ఆసక్తిగా ఎదురుచూసే రాత్రి మహాశివరాత్రి శని త్రయోదశి 144 ఏళ్ల తర్వాత వచ్చిన అంత్యంత శక్తివంతమైన రోజు, శివుడి దర్శనం కళ్యాణం, రథోత్సవం పూజల్లో పాల్గొని ప్రతి ఒక్కరి కోటి జన్మల పుణ్యంతో అఖండ ఐశ్వర్యాలు కలగాలని కోరుకున్నారు.జాతరకు భారీగా భక్తులు రావడంతో ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఉండేందుకు ఆలయ కార్యనిర్వాహణ అధికారి గర్రెపల్లి వేణుగోపాల్‌గుప్తా, ఆలయ కమిటి చైర్మన్ ఇందారపు రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో అన్ని ఏర్పాటు చేశారు. భక్తుల కోసం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జాతరలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జాతర సందర్భంగా ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు జిల్లా ఎస్పి సురేష్‌కుమార్ ఆదేశాల మేరకు జిల్లా అడిషనల్ ఎస్పి అచ్చేశ్వర్‌రావు ఆధ్వర్యంలో కాగజ్‌నగర్ డీఎస్పి కరుణాకర్, కాగజ్‌నగర్ రూరల్ సీఐ నాగరాజు, ఈస్గాం ఎస్ఐ జగదీష్ పోలీసులు భారీ బందోబస్తు చేపట్టారు.

## భక్తులతో కిక్కిరిసిన శివాలయాలు

కౌటాల,ప్రభాతవార్త :



మహాశివరాత్రి పర్వదినాన మండలం లోని శివాలయాలు శనివారం ఉదయం నుండే భక్తులతో నిండిపోయాయి. మండల కేంద్రం లోని సదాశివపేటలోని శివాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు అమ్మెద శంకరయ్య సంతోష్ , వేద పండితులు సతీ ష్‌లు ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహిం చారు. స్వామివారికి అభిషేకం, ఆరాధన, దీపారధన, కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని తాటిపెల్లి వైన్ గంగ, తుమ్మిడి హెట్టి ప్రాణహిత నదులలో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించి సమీపంలోని కుర్దా వద్ద గల శ్రీ శివ సిద్ది హనుమాన్ ఆలయం, శ్రీ కార్తిక్ మహారాజ్ ఆలయం, మండల కేంద్రంలోని కంకాలమ్మ ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రంలోని శివాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు అందేబ శంకరయ్య, సంతోష్ ఆధ్వర్యంలో శివపార్వతుల పల్లకి సేవ కార్యక్రమం శివాలయం నుండి సాయిబాబా ఆలయం వరకు నిర్వహించారు. కంకలమ్మ ఆలయంలో మహాహోమం పూర్ణాహుతి నిర్వహించారు. తుమ్మిడిహెట్టి నది తీరాన పుణ్యస్నానాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఎస్ఐ ప్రవీణ్‌ఖుమార్ ముందస్తుగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చింతలమానేపల్లి ఎంపిపి డుబ్బుల నానయ్య, టీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యాక్షుడు వజ్జల వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు మోనీష్, సురేష్, చరణ్‌దాస్, కంకాలమ్మ, ఆలయ కమిటి చైర్మన్ సులువ కనకయ్య, ఆలయ కమిటి చైర్మన్ ఎల్ములె దత్తు, కమిటి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ఉరివేసుకుని మహిళ మృతి

చింతలమానేపల్లి,ప్రభాతవార్త :

చింతలమానేపల్లి మండలంలోని గూడెం గ్రామానికి చెందిన నింబర్ల బక్కుబాయి(50) ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... బక్కుబాయి గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతుండేదని ఈ క్రమంలో ఈనెల 16న తన తల్లిగారి ఊరైన దిందాకు వెళ్తానని ఇంట్లో చెప్పి అటవీ ప్రాంతంలోకి వెళ్లి జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడింది. కాగా ఆమె ఆమాకి కోసం కుటింబీకులు, బంధువులు గాలించగా చిత్తామ అటవీ ప్రాంతంలో గల ఓ చెట్టుకు ఉరివేసుకుని ఉండాన్ని గమనించిన బంధువులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్ఐ విజయ్‌కుమార్ సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతురాలి తమ్ముడు దోకె మల్లేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వేడుకలు శాంతియుతంగా నిర్వహించాలి : సీఐ

జైనూర్,ప్రభాతవార్త :



శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు శాంతియుతంగా నిర్వహించాలని రామకృష్ణ అన్నారు. ఆలయ శుక్రవారం రాత్రి తన చాంబర్‌లో హిందు ఉత్సవ కమిటి సభ్యులతో శాంతి కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ వేడుకలు అయినా శాంతియుతంగా కలిసిమెలిసి నిర్వహించుకోవాలని విభేదాలు రాకుండా చూడాలని ఆయన కమిటి సభ్యులకు సూచించారు. పలు సూచనలు ఇచ్చారు. ఈ సమావేశంలో మధుకర్, హిందు ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## మాలీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడికి పరామర్శ

వాంకిడి,ప్రభాతవార్త :




మండలంలోని చిన్న బెండార గ్రామ సమీపంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మాలీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నగోషే శంకర్ తీవ్ర గాయాల పాలైన విషయం తెలిసిందే. కాగా ప్రస్తు తం మంచి ర్యాలలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ రాథోడ్ గణేష్ శనివారం పార్టీ నాయకులతో కలిసి పరామర్శించారు. బాధితుని కుటుంబీకులకు ఆర్థిక సహాయం కింద రూ. 5 వేలు అందజేశారు. ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ వాంకిడి మండల అధ్యక్షుడు గుర్నులె నారాయణ, నాయకులు ఒటె తులసిదాస్, గుర్నులె మెంగాజీ, సెండా నారాయణ ఉన్నారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త

## తిర్యానిలో ఘనంగా శివరాత్రి ఉత్సవాలు

తిర్యాని,ప్రభాతవార్త:



తిర్యాని మండలంలో శనివారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.కాగా మండలంలోని గుడిగుట్ట సంగమేశ్వరస్వామి,మోహింద రాంశంకర్,బుగ్గ రామన్న,కేరిగూడ రాంశంకర్,వెలిమెల మహాలక్ష్మి శివాలయాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి.కాగా కుమ్రంభీం జిల్లా జెడ్పి చైర్మన్ కోవ లక్ష్మి,ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కులు ఆయా ఆలయాలను దర్శించుకుని మొక్కులను చెల్లించుకున్నారు.అలాగే ఆయా ఆలయ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించే క్రీడా పోటీలను కోవ లక్ష్మి,ఆత్రం సక్కులు ప్రారంభించారు.అలాగే ఆయా ఆలయ కమిటీల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.హోమ యజ్ఞాలతో పాటు శివపార్వతుల కళ్యాలనాన్ని కన్నుల పండువగా నిర్వహించారు.శనివారం రాత్రి ఆయా ఆలయాల్లో సాంస్కృతిక,భజన కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా రెండు రోజులపాటు జాతర ఉత్సవాలను నిర్వహిస్తుండడంతో ఆయా ఆలయాల పరిసర ప్రాంతాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి.ఈ ఉత్సవాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు,మండలంలోని ప్రజా ప్రతినిధులు,నిర్వాహకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యూత్ అసోసియేషన్ యూత్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణి

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ మండలంలోని ఈస్గాం శివమల్లన్న ఆలయంలో శనివారం మహాశిరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జాతరకు వచ్చే భక్తులకు అంబేద్కర్ యూత్ అసోసియేషన్ కోయవాగు ఆధ్వర్యంలో మజ్జిగ, చల్లని పానియాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, జిల్లా కోఆప్షన్ సభ్యులు సిద్దిక్, అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు జాడి శివరాం, ఉపాధ్యాక్షుడు పూలజలే విలాస్, కమిటి సభ్యులు, అంబేద్కర్ వాసులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాశివరాత్రి పూజలు

కెరమెరి,ప్రభాతవార్త :



మహాశివరాత్రి పూజలను భక్తులు ఆలయాల్లో శనివారం వైభవంగా జరుపుకున్నారు. ఉదయం నుండే భక్తులు శివాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు జరుపుకొని మొక్కులు తీర్చుకున్నారు. జాతరకు పురస్కరించి నెహ్రూనగర్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో దేవునికి జలాభిషేకం నిర్వహించి అఖండ దీపారాధనలతో ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. నూతన వస్త్రాలతో పల్లకిని అలంకరించి అక్కడి నుండి కెరమెరి మార్కెట్ మీదుగా శివాలయం వరకు వాయిద్యాలు, భజనలు చేస్తూ భక్తులు భారీ శోభ యాత్ర నిర్వహించారు. శివాలయంలో ప్రత్యేక పూజలు జరుపుకొని మండల కేంద్రంలో ప్రతీ వాడవాడలో పల్లకితో స్వామి వారిని ఊరేగించారు. ప్రతీ ఇంట్లో భక్తులు దైవ దర్శనం చేసుకొని తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పెందోర్ మోతిరాం, జడ్పిటిసి సెడ్మాకి దుర్గాబాయి, మార్కెట్ కమిటి డైరెక్టర్ ఆనంద్‌రావు, ఆలయ కమిటి నాయకులు ఎల్లప్ప, జగన్, మధుకర్, కోవ దేవ్‌రావు, లక్ష్మణ్, నాయకులు రాథోడ్ ఉత్తమ్ నాయక్, ఆత్రం లక్ష్మణ్‌రావు, రఘునాథ్, కుద్మెత సోము, ఆత్రం చందన్‌షా, కుమ్రం భీంరావు, ఆయా గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు. పల్లకి ఊరేగింపు సందర్భంగా ఏఎస్ఐ జాదవ్ ఉల్లాస్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

## శివాలయాన్ని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నా

- మంత్రి కొప్పుల ఈశ్వర్

ధర్మపురి, ప్రభాతవార్త :



మహాశివరాత్రి సందర్భంగా క్షేత్రంతో పాటు పలు గ్రామాల్లో గల శివాలయాలను దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ధర్మపురి రామలింగేశ్వర ఆలయంతో పాటు శ్రీఅక్కపెల్లి రాజ రాజేశ్వరస్వామి, నేరెళ్ల సాంబశివుని ఆలయాన్ని మంత్రి కొప్పుల ఈశ్వర్ సతీసమేతంగా శనివారం దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ఆలయాల్లో మంత్రి పేరుతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి వెంట డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, బుగ్గారం,



ధర్మపురి జడ్పిటిసి సభ్యులు బాదినేని రాజేందర్, బత్తిని అరుణ, దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న, తదితరులు పాల్గొన్నారు.

## మల్లిఖార్జున స్వామిని దర్శించుకున్న జిల్లా జడ్జీ, అడిషనల్ కలెక్టర్, డిసిపి

ఓదెల, ప్రభాత వార్త:





ఓదెల మండలంలో పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవక్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జిల్లా జడ్జీ ఎం. నాగరాజు, జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మి నారాయణ కుటుంబ సభ్యులతో, పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్ కుటుంబ సభ్యులతో వచ్చారు. వీరికి ఆలయ చైర్మన్ మేకల మల్లేశం యాదవ్, ఈవో బి. సదయ్య, ఆలయ ధర్మకర్తలు, ప్రధాన అర్చకులు డి. వీరభద్రయ్యలు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వారు స్వామివారిని దర్శించుకుని అభిషేకం, అర్చనలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు సమర్పించుకున్నారు. అనంతరం ఆలయ చైర్మన్, ఆలయ ఈవో జిల్లా జడ్జీ నాగరాజ్‌కు శాలువా కప్పి స్వామివారి చిత్రపటాన్ని అందించారు. అదే విధంగా అడిషనల్ కలెక్టర్ లక్ష్మినారాయణ కుటుంబ సభ్యులకు శాలువా కప్పి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. అలాగే పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్ కుటుంబ సభ్యులకు శాలువా కప్పి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. ఓదెల తహశీల్దార్ కె. రమేష్ కుటుంబ సభ్యులతో వచ్చి స్వామివారికి అభిషేకం అర్చన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, డాక్టర్ సతీష్, శ్రీకాంత్ గౌడ్, వెంకట స్వామి, పెగడ రమేష్, జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్న సన్నిధిలో భక్తుల రద్దీ

మల్యాల, ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి సన్నిధానంలో శనివారం భక్తులతో కిటకిటలాడింది. వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో కొండపైకి తరలివచ్చి శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలో కూడా స్వామివారిని దర్శనానికి భక్తులు కొండగట్టుకు తరలివచ్చారు. సాయంత్రం వేళలో కూడా అంజన్న దర్శనానికి ఆలయంలో భక్తుల రద్దీ పెరిగింది. ఈ మేరకు ఆలయంలో ఎప్పటికప్పుడు అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# నియోజకవర్గ ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలి

- ట్రాఫిక్‌లో చికుకున్న భక్తులకు దారి క్లియర్ చేస్తున్న ఎమ్మెల్యే

మంథని - ప్రభాతవార్త

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మంథని పట్టణంలోని పశ్చిమ ముఖంలో వెలసిన శ్రీ బిక్షేశ్వరస్వామి దేవాలయంలో శనివారం ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన శివుని అభిషేకం చేసి బిల్వదళం అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా నియోజకవర్గంలోని ప్రజలందరు సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని ఆ పరమ శివున్ని వేడుకున్నట్లు తెలిపారు. శివరాత్రి సందర్భంగా మంథని నియోజకవర్గం నుండి చెడును పారద్రోలేవిధంగా చూడాలన్నారు. అనంతరం మంథని గోదావరినదీ తీరంలోని శ్రీగౌతమేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గోదావరినదికి వెళ్లే మార్గంలో భక్తుల రద్దీతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలచి పోవటంతో పుణ్యస్నానాలకు వెళ్లే భక్తులు తీవ్ర అసౌకర్యానికి గురికాగా వెంటనే ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు తన కారు దిగి కాలినడకన నడుస్తూ రోడ్డుపైన ఆగి ఉన్న వాహనాలను పంపిస్తూ భక్తులు గోదావరినదికి వెళ్లటానికి దారిని క్లియర్ చేశారు. దీనితో భక్తులు త్వరితగతిన గోదావరి నదికి చేరుకున్నారు. ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు స్వయంగా భక్తుల రద్దీని క్రమబద్ధీకరించటంత వెంటనే పోలీసులు రంగంలోకి దిగి ఆగి ఉన్న వాహనాలను అక్కడి నుండి పంపించివేశారు. తరువాత ఆటోలను, ద్విచక్రవాహనాలు, కార్లను విద్యుత్ సబ్‌స్టేషన్ వద్దనే పార్కింగ్ చేసేవిధంగా పోలీసులు చర్యలు తీసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భక్తులకు అల్పాహారం పంపిణీశివరాత్రి పండుగ సందర్భంగా మంథని గోదావరినదికి వేలాది మంది భక్తులు దూర ప్రాంతాల నుండి వచ్చి పుణ్యస్నానాలు ఆచరిస్తారని వీరికి ఏలాంటి అసౌకర్యం కలుగకుండా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భక్తులకు ఉచితంగా అల్పాహారాన్ని, మినరల్ వాటర్‌ను పంపిణీ చేశారు ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ప్రారంభించారు. భక్తులకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా అల్పా హారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సెగ్గెం రాజేశ్, మున్సిపల్ కౌన్సిలర్లు పెండ్రు రమ సురేశ్‌రెడ్డి, చొప్పకట్ల హన్మంతరావు, సింగిల్‌విండో డైరక్టర్ రావికంటి సతీష్, కిసాన్‌సెల్ కోఆర్డినేటర్ శశిభూషణ్‌కాచే,





పట్టణ అధ్యక్షుడు పోలు శివ, కాంగ్రెస్ నాయకులు ఆజీంఖాన్, మంథని సురేశ్, వెంకటి రాజు, గోటికార్ కిషన్, ఆరెల్లి కిరణ్‌గౌడ్, ఇందారపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మంథనిలో శివనామస్మరణతో మారుమ్రోగిన శైవక్షేత్రాలు

- భక్తులతో కిటకిటలాడిన గోదావరితీరం

మంథని - ప్రభాతవార్త

శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మంథని పట్టణంలో శనివారం శైవక్షేత్రాలు భక్తుల శివనామ స్మరణతో మారుమ్రోగాయి. అదే విధంగా గోదావరి నదిలో తెల్లవారుజామునుండి భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించారు. మంథని బస్టాండ్ నుండి గోదావరి నది వరకు ఉన్న దారి భక్తులతో నిండిపోవటంతో వాహనాలు ఎక్కడికక్కడే నిలిచి పోయాయి. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా మంథని సిఐ సతీష్, ఎస్సై వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ఏర్పాటు చూశారు. గోదావరి నది తీరంలో ఏలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా మున్సిపల్ సిబ్బందితో మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ ఎప్పటికప్పుడు ఏర్పాట్లను నిర్వహించారు. మహిళల కోసం ప్రత్యేకంగా సాన్నఘట్టాలను ఏర్పాటు చేశారు. చెత్తాచెదారం నిల్వ చేయ కుండా పారిశుద్య సిబ్బంది ద్వార శుభ్రం చేయించారు. గోదావరి నదీతీరంలోని శ్రీగౌతమేశ్వర స్వామి దేవాలయంలో భక్తుల రద్దీ విపరీతంగా పెరగటంతో దేవాలయం చైర్మన్ మేడగోని రాజమౌళిగౌడ్ దగ్గరుండి భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా గోదావరినది స్నానాలు ఆచరించే భక్తులకు ఏలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చినను వారికి ఇబ్బందులు కలుగకుండా వైద్యబృందం ప్రత్యేకంగా సేవలు అందించాయి. శివరాత్రి సందర్భంగా మంథని పట్టణంలోని శ్రీ బిక్షేశ్వరస్వామి దేవాలయంలో, శ్రీ ఓంకారేశ్వరస్వామి దేవాలయంలో, శ్రీ శిలేశ్వర, సిద్దేశ్వర స్వామి దేవాలయంలో, శ్రీ సురాభాండేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయాన్ని సుందరంగా అలంకరించారు. పట్టణంలోని శ్రీ శిలేశ్వర సిద్దేశ్వర స్వామి దేవాలయంలో, శ్రీ ఓంకారేశ్వర స్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు.

**వైశ్యసంఘం ఆధ్వర్యంల భక్తులకు పాలపంపిణీ**

శివరాత్రి పర్వదినం సందర్భంగా గోదావరినది స్నానానికి వచ్చిన భక్తులకు మంథని ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో ఉచితంగా పాలు పంపిణీ చేశారు. ఈ పాలపంపిణీ కార్యక్రమాన్ని



మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ ప్రారంభించారు. గోదావరినదికి వచ్చిన భక్తులు చాలామంది పాలను సేవించారు. శివరాత్రి సందర్భంగా పట్టణంలోని ప్రధాన రహదారి శ్రీపాదచౌక్ నుండి బస్‌డిపోవరకు నడవటానికి కూడ వీలులేనంతగా భక్తులు సందడి కనిపించింది. వాహనాల రాకపోకలకు కూడ కొంత అంతరాయం ఏర్పడింది.

**వేలాల జాతరకు ప్రత్యేక బస్సులు**

శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మంథని బస్టాండ్ నుండి వేలాలకు, కాళేశ్వరంకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులను ఆర్టీసీ అధికారులు నడిపించారు. వేలాల జాతరవరకు బస్సులు వేయటంతో చాలా మంది భక్తులు ఆర్టీసీ బస్సులను ఉపయోగించుకున్నారు.

## 50 కోట్ల నిధులతో ఆధ్యాత్మికత ఉట్టిపడేలా రాజన్న ఆలయ అభివృద్ధి

- రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

వేములవాడ, ప్రభాతవార్త :

దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయాన్ని 50 కోట్ల నిధులతో ఆధ్యాత్మికత ఉట్టిపడేలా త్వరలోనే అభివృద్ధి పనులు చేపడతామని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ ముందుగా భక్తులకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. సామాన్య భక్తులకు వేములవాడ అతిపెద్ద దివ్యమైన శైవక్షేత్రం అన్నారు. మంత్రి కేటీఆర్ ఎమ్మెల్యే రమేష్‌బాబు సహకారంతో వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో అన్ని సౌకర్యాలు మెరుగుపరిచేందుకు కృషిచేసే స్తామన్నారు. సీఎం కేసీఆర్ మార్గదర్శనం మేరకు కాళేశ్వరం ప్రాజెక్టుతో గోదావరి జలాలతో ధర్మగుండం నింపామన్నారు. స్వామివారి దర్శనం సజావుగా జరిగేందుకు భక్తులు ఆలయ ఉద్యోగులు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట ఎమ్మెల్యే రమేష్‌బాబు, కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్, ఇతర శాఖల అధికారులు ఉన్నారు.

